Regd No. N. 45 / M 3813

౮ ఒక అణా

102866

★ బల్గేరియాలో జర్మను సేనలు? ★

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

★ మధ్యధరా సముద్రంపై జర్మను విమానాలు ★

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥ పుష్య బ॥ ౫ (౧౯-౪-౧౩౫౦ ఫ.) సోమవారము సంచిక ౭౧

జర్మను సేనలు సిసిలీ నాక్రమించుట

అబిసీనియాలో ఇటలీయులపై తిరుగుబాటు

అబిసీనియా చక్రవర్తిగారి నాయకత్వ సందేశము

ఆఫ్రికాలో ఇటలీ బ్రిటనులయుద్ధము

ఆఫ్రికాలో ఇటలీ బ్రిటనుల యుద్ధమును గురించి జనవరి ౧౦ వ తేదినుండి ౧౫ వ తేదీవరకుగల వార్తలలో గొప్పవిశేషములేవియు లేవు. లిబియాలో టోబ్రుకుపట్టణములోకి శత్రువులుచొరకుండ ఇటాలీయులుకట్టియుంచినరక్షణలపై అపట్టణముయొక్క సమీపమునకు చేరియున్న బ్రిటిషుసేన లుఫిరంగులను ప్రతిరోజు ప్రేల్చుచున్నవి. ఈ ఫిరంగులదెబ్బలు రోజురోజుకు హెచ్చుచున్నవి. ఇంకను బ్రిటిషుసేనలు, ఆ సేనలకు కావలసిన పరికరములు, ఆహారసామగ్రి టోబ్రుకువద్దకు చేర్చబడుచున్నవి. ఈ చేర్పుట పూర్తియైన వెంటనే టోబ్రుకులో బ్రిటిషుసేనలు ప్రవేశించుటకు యత్నించును. ఇపుడు ఇటాలీయసేనలు టోబ్రుకులో ఎక్కడెక్కడనున్నవోయని బ్రిటిషువిమానాలనుండి పరిశోధనచేయబడుచున్నది.

మెంత్తముమీద పడుమటిఎడారిలో బ్రిటిషువారు యుద్ధము ప్రారంభించినప్పటినుండి ఇంతవరకు బ్రిటిషువారిచేతులలో మరణించినట్టియు చిక్కినట్టియు ఇటాలీయసైనికులసంఖ్య ౭౦ వేలమందికిమించినది. వీరిలో ౩౫౦౦ మంది పెద్ద అధికారులు. ఇంతేగాక యుద్ధపరికరములనేకములున్ను ౧౫౦౦ మోటారులారీలున్ను చిక్కినవి. లారీలలో ఎక్కువభాగము పనికిరానివటలెండి. బార్డియాయుద్ధములోమాత్రమే బ్రిటిషువారిచే చచ్చినట్టియు ఇటాలీయులసంఖ్య ౪౪౫౦౦. వారిలో ౨౦౪౧ మంది అధికారులు. యుద్ధపరికరములుకూడ చాలచిక్కినవి. ౭౦౦ మోటారు బండ్లుచిక్కినవి.

తూర్పుఆఫ్రికాలో కెన్యాలోను, అబిసీనియా సూడానులమధ్య సరిహద్దువద్దను బ్రిటిషువారిపహరా సైనికులు ముందడుగు వేయుచున్నారు. ఇటాలీయ సైనికదళాలపైకిపోయి దెబ్బలువేసి, కొందరుఇటాలీయసైనికులను ఖైదీలనుగ జేసికొని తెచ్చుచున్నారు. ఈ చర్యలు ప్రతిరోజు జరుగుచున్నవి. దినదినమునకు వాటిలో తీవ్రత హెచ్చుచున్నది. అబిసీనియాలో గలాబాటుకు తూర్పున మెటెమ్మా ప్రాంతంలో ఒకచిన్న ఇటాలీయసైనికదళము బ్రిటిషుపహరా సైనికదళముచేత తరిమి గొట్టబడి వెనుకకుపారిపోయినట్లు జనవరి ౧౩ వ తేదినాడు వార్తలోనున్నది. కెన్యాసరిహద్దులో ఒకదానికొకటి ౫౦ మైళ్ళదూరములోనుండే బూనా, తుర్బి అను రెండు గ్రామములను బ్రిటిషుసేనలు తుర్బిపర్వతమార్గములతో సహా ఆక్రమించినట్లు జనవరి ౧౫ వ తేదినాటివార్తలవలన తెలియుచున్నది. ఆక్రమించుటకుముందు ఇటాలీయులు అక్కడినుండిలేచిపోయిరి.

ఈజిప్టులిబియాలమధ్య సరిహద్దునందు జెరబూబువద్ద ఒక ఇటాలీయసైనికదళమును బ్రిటిషుసేనలుముట్టడివేసినట్లు జనవరి ౧౩ వ తేదినాటివార్తలోనున్నది. ఆ పెద్దపడుమటిఎడారిలో ఈ జెరబూబునకుదుచోటు లిబియాలో ఇటాలీయసేనలఅధిపతియగుమార్షల్ గ్రాజియాని గారుమధ్యధరాసముద్రతీరమువొడ్డికి దాడివెడలినప్పుడు ఆ దాడిచేయుసేనలను నీరసమునట్లు రక్షణచేయుటకుగాను ఒక ఇటాలీయసైనికదళమును జెరబూబు వద్దవుంచియుండిరి. ఇప్పుడది బ్రిటిషువారిముట్టడిక చిక్కినది. మగా గ్రాజియాని గారిసేనలకు మంచిదెబ్బతగిలిపోయినట్లేఎంచవచ్చును.

బ్రిటీషువారు ఇటాలీయులపై తీయుచున్న దెబ్బలవార్తలను విని అబిసీనియాలో పూర్వపు చక్రవర్తిగారిసేనలలో పోరాడి ఇటలీకిలొంగవలసివచ్చిన ఆదేశీయనాయకులు ధైర్యమును పొందుచు ఇపుడున్న ఇటాలీయాధికారులయెడ తిరుగుబాటులను పురికొల్పుచున్నారు. అప్పుడు తలదాచుకొనుటకు బ్రిటనును శరణుపోయియుండిన అబిసీనియా చక్రవర్తి హెయిలీసెలాసిగారు ఇపుడు ఖార్టూములో చేరినాడు. అక్కడ పైచెప్పబడు నాయకులతో అప్పుడప్పుడు సంభాషణలు రహస్యముగా జరిపినాడు. ఇపుడు ఆ చక్రవర్తి అబిసీనియా దేశభక్తులతో ఏర్పడిన సేనకు తా సేనాయకుడునై శత్రువుపైకినడిపెదనని ఒక సందేశమును తన ప్రజలకుపంపినాడు. అబిసీనియా ప్రధానగరమగు అడిస్ అబాబాలో ఇటాలీయులు ప్రతిష్ఠించినపతాకమును తొలగించి తన పతాకమును త్వరలో స్థాపించగలనని కూడ ఆ సందేశములోనే తెలిపినాడు. ఈ సందేశముగలపత్రికలు బ్రిటిషువిమానాలనుండి అబిసీనియాలో వెదజల్లబడుచున్నవి. ఈవిధముగా తమచక్రవర్తిగారి పాన్నిధ్యము వలనకూడ ఉత్సాహము పొందినవారై అబిసీనియాలో అంతటను పూర్వనాయకులు ఇటాలీయాధికారులకు వ్యతిరేకముగా తలలెత్తుచున్నారు. అబిసీనియాలో ఇటాలీయుల అధికారము ఏవోకొన్ని ముఖ్యపట్టణములలో స్థాపితమైయున్న దేగాని ఆ దేశంలోని దూరప్రదేశాలలో ఇటాలీయాధికారస్థాపనకు తగినకట్టుదిట్టములేవియు ఇంతవరకు చేయబడినట్లు కానరాదు. అందువల్ల అట్టిదేశంలో పల్లిప్రాంతాలలో ఇటాలీయులకువ్యతిరేకముగా అబిసీనీయులు సంఘటనజెందుచున్నారు. ఇట్లు సంఘటనజెందుటకు ఇటాలీయులనోడించుచున్న బ్రిటిషువారు తమపక్షములోనుండుటయు, ప్రవాసగతుడైన తమచక్రవర్తి తిరిగి తమసన్నిధానమునకుచేరి ఉత్సాహసందేశముల నొసంగుచుండుటయు—అబిసీనీయులకు ధైర్యమొసగుచున్నది. ఇపుడు ఈ తిరుగుబాటు ఎక్కువగా అబిసీనియా వాయవ్యంలో టానాసరస్సుసమీపంలో గొజ్జం జిల్లాలోనున్నది. అక్కడినుండి మిగిలిన [illegible] వ్యాపించుచున్నది.

ఇక ఈ యుద్ధప్రసంగములో చెప్పవలసి మిగిలియున్నవి [illegible] విమానాలదాడులు. బ్రిటిషువిమానాలు ఇటాలీయుల విమానాశ్రయములపైని, [illegible] బాంబులను వేయుటలో సఫలమై [illegible] న్నవి. ఇటాలీయులకు [illegible]. బ్రిటిషువారిచేతులలో పంచిపెట్టబడు ఇటాలీయులు [illegible] ఇటలీ ప్రధాననగరమగు రోము [illegible] కుందలి రేడియోలోకూడ [illegible]. జర్మనీ ప్రధాననగరము [illegible] యోకూడ బ్రిటిషువారి [illegible] కొనబడినవి.

[illegible] తేదిన సిసిలీలో మెసినాపై బ్రిటిషు విమానాల దాడి జరుగగా, అక్కడి ఓడరేవులో సంపదను [illegible] లేనట్లు అక్కడి [illegible] ద బ్రిటిషువిమానాలదెబ్బలచే నాలుగుఓడలుపాడయ్యెను. బ్రిటిషువిమానాలు ౧౧ వ తేదిన అల్బేనియా కొండలమీదుగా ఇటలీపైకిదాడివెడలి ట్యూరినునగరంలో ఇటాలీయుల ఆయుధాగారముపై బాంబులను వేసినవి.

జర్మనుసేనల ఆర్భాటములు

ఇపుడు రుమేనియాలోకి ఫ్రాన్సునుండి ౧౨ డివిజనుల జర్మనుసేనలు వచ్చియున్నట్లు ఒక పత్రికవిలేఖరి అనుచున్నాడు. మరికొద్దికాలములో ౧౫ డివిజనులవరకు హెచ్చవచ్చునట. రుమేనియా రష్యాలమధ్యసరిహద్దు కెదురుగా కొంతయు, రుమేనియా ప్రధాననగరమగు బుఖారెస్టులోను, ప్లొయెస్టివద్దనున్న చమురుగనులకు రక్షణకై కొంతయు, డాన్యూబునదివద్ద అల్పసంఖ్యాకులుగ, జర్మను సైనికులతోకూడ కొంతయు, డాన్యూబునదిగట్టున బల్గేరియాకు ఎదురుగ కొంతయు ఈ డివిజనులు విభజింపబడి యున్నవట. రుమేనియాలో పరిశ్రమల ప్రసాధాన్యము తీసివేసి జర్మనీకికావలసిన పెట్రోలునును, ఆహారపదార్థములనూ అభించునంత ఎక్కువ చేయించుటకై జర్మనులు యత్నించుచున్నారు. ఈ యత్నములకు విఘాతము కలుగకుండ జర్మనుసేనలక్కడ కాపలాయుంచబడినవని కొందరు పత్రికల విలేఖరులూహించుచున్నారు.

ఇపుడు ఇటలీవారి సిసిలీ వాదాపుజర్మనులచే ఆక్రమించబడినట్లే తలచవచ్చునని కొందరుపత్రికావిలేఖరులనుచున్నారు. జర్మను సేనలు, విమానదళములు, సేనలకు సంబంధించినవారలు అపరిమితముగా ఈ దీవిలోనున్నారట ఇటలీ ఉత్తరభాగములో కూడ జర్మను సేనలు అనేకములు చేరియున్నవట. [illegible] జర్మనువాణిజ్యనౌకలున్నవట. సిసిలీలోని జర్మనువిమానములు మధ్యధరాసముద్రంలో తిరిగే బ్రిటిషునౌకలకు [illegible] ముఖ్యముగా గ్రీసుకు బ్రిటిషువారు ఈ మార్గాన సహాయము చేయకుండ చేయుటకును, లిబియాలో బ్రిటిషువారితో పోరాడుచున్న ఇటాలీయసేనలకు తోడ్పడుటకును యత్నించుచున్నట లిబియా గ్రీసులలో ఇటాలీయులు ఓడకుండ నిలబడునట్లుచేయుచు అక్కడి జర్మనులకే అధికారము ఎట్లున ఇటాలీయులు ఈ రెండుదేశములలోను బ్రిటిషుసేనలను ప్రతిఘటించుచున్న సమయములో సిటనుపైజర్మనుసేనలు దాడిచేయుటసులభము. కాని బ్రిటిషువారు జర్మనులకు అట్టి అవకాశమును వినియోగపడనిస్తారా?

అల్బేనియాలో ఇటలీ, గ్రీసుల యుద్ధము

అల్బేనియాలో గ్రీసుసేనలు జనవరి ౧౧ వ తేదిన క్లిసూరాపట్టణమును పట్టుకొనినట్లు చూచియుంటిమి. ఆ సందర్భములో ౨౦౦ మంది సైనికాధికారులతోకలసి మొత్తము ౨౦౦౦ మంది ఇటాలీయసేనలోనివారలు గ్రీసులకు ఖైదీలుగ చిక్కినట్లును, ఇటాలీయసేనకుజెందిన ఆయుధములు మున్నగు యుద్ధసామగ్రి అధికముగా గ్రీసులకు చిక్కినట్లును తెలిసినది. క్లిసూరాలో గ్రీసుసేనలు ప్రవేశించునప్పటికి అందులో ఎవరుగాని నివాసస్థులులేకుండిరి. ఇటాలీయసేనలు క్లిసూరాను వదలి "బేరాటు" వైపు పారిపోవసాగినవి. అట్లుపోవుచుండిన ఇటాలీయసేనలపై బ్రిటిషు విమానములనుండి బాంబులువేయబడినవి. గ్రీకులు క్లిసూరాకును టెపెలెనికిమధ్యనుండు ఒక ముఖ్యమైన కొండమార్గమునుకూడ ఆదేరోజు పట్టుకొనినారు. ఇంతేగాక మరికొన్ని శత్రుదుర్గస్థానములనుకూడ ఇటాలీయులు పట్టుకొనినారు. సైనికులు ఖైదీలుగ చిక్కుచుండిరి, మరియు ఆయుధములు మున్నగు శత్రువుల యుద్ధసామగ్రిచాల ఎక్కువగాచిక్కుచుండెను. జనవరి ౧౨ వ తేదిన "స్కుంబి" నదిగట్టున ఎల్బాసనుకుపోవు మార్గమునందుండే 'కుకుస్' కుపడమట 'గార్డాని' అనే చాల ముఖ్యమైన ఎత్తుస్థానము గ్రీసుసేనలకు చిక్కినది ఇదేరోజున 'నే మాస్కా' పోలిసు ప్రాంతములో 'ఓపారి' అను గ్రామము గ్రీసులవశమయ్యెను ౧౧ వ తేది నుండి ౧౪ వ తేదీవరకుకూడ గ్రీసుసేనలు క్లిసూరా నుండి స్థైర్యముగా టెపెలెని వైపునకుచు క్రొత్త క్రొత్త శత్రుదుర్గస్థానములను పట్టుకొనుచు, అనేకశత్రుసైనికులను ఖైదీలనుగ గ్రహించుచు, వారల ఆయుధాదియుద్ధసామగ్రినికూడ పట్టుకొనుచునే యుండినవి. ఇటాలీయ సేనలు వెనుకకుపారిపోయిచు క్రొత్తస్థానములలో సైనస్థిరముగానుండి గ్రీసులను ముందుకు సాగనీయకుండ చేయవలెనని పట్టుదలచూపినను ప్రయోజనములేకపోయినది. జనవరి ౧౫ వ తేదిన అల్బేనియాలోని మధ్యయుద్ధరంగములో గ్రీకులు అకస్మికముగ [illegible] శత్రుదుర్గములను పట్టుకొనిరి.

ఇ [illegible] ఇపుడు ఇటాలీయులు తమసేనలలో చేర్చుకొని యున్న అల్బేనీయులు తిరుగుబాటు చేసినారు [illegible] ఈ ఇటాలీయ సేనలో చేరుటకు అల్బేనీయుల కిష్టమీలేనట్లును, వారల సమయమును [illegible] ఇటాలీయుల సేనలు గ్రీసులనుండి పరాజయములను పొందుచున్న సమయములను ఉపయోగించుకొని ఇపుడు తిరుగుబాటు ప్రారంభించినట్లును రాయిటరు ఏజెన్సీయుడనుచున్నారు. జనవరి ౧౦ తేది ఒకయుద్ధరంగంలో అల్బేనీయులు తిరుగుబాటుచేసి, ఇటాలీయులకు చాల నష్టం కలిగించినారు. ఇట్లుతిరుగబడినవారలు అనేకులు కొండలకు పారిపోయిరి. మరికొందరు తమవద్ద మందుగుండు ఉన్నంతవరకు ఇటాలీయులపై ప్రయోగించుచునే యుండి, ఆట్లే కొనవరకుపోరాడి మరణించినారు. ఇపుడీ తిరుగుబాటు బేరాటును, ఎల్బాసనును మధ్యనుండే జిల్లాలో ఎక్కువగానున్నను ఉత్తర దక్షిణాలకుకూడ వ్యాపించుచున్నట్లు కనపడుచున్నది.

ఇక విమానాలదాడుల సమాచారములు. గ్రీసు ప్రదేశాలపైన ఇటాలీయుల విమానాలనుండియు, ఇటాలీయుల ప్రదేశాలపైన గ్రీసుల, బ్రిటిషువారల విమానాలనుండియు బాంబులువేయబడుచునేయున్నవి వాటిలోకొన్ని ముఖ్యమైనదాడులుమాత్రమే ఇక్కడ తెలుపబడుచున్నవి. జనవరి ౧౨ వ తేదినాడు గ్రీసుప్రధాననగరమగు ఏథెన్సుపైనను మరునాడు కొర్ఫూదీవికి దక్షిణంలో నుండే ఒకచిన్న గ్రీసురేవుపైనను ఇటాలీయవిమానాలు దాడులుజరిపినవి. బ్రిటిషువిమానాలు క్లిసోరాను వదలి ఉత్తరమునకును బేరాటుకును పారిపోవుచున్న ఇటాలీయ సేనలపై బాంబులను వేసినసంగతి ఇంతకుపూర్వమే తెల్పబడినది.

క్లిసూరానుండి గ్రీసుసేనలు ఉత్తరమునకుపోయి క్లిసూరా టెపెలెనిలమధ్యనుండే శత్రుదుర్గములను పట్టుకొనుటవల్ల టెపెలెనివద్ద ఇటాలీయులస్థితి చిక్కులోపడినది, టెపెలెని గ్రీసులకుపోయినదో వాలోనా రేవుకూడపోయినట్లే అంతటితో అల్బేనియానుండి ఇటాలీయ సేనలను తరిమివేసినట్లే. ఈ క్లిష్టస్థితిలో అల్బేనియాలోని ఇటాలీయసేనల సర్వాధిపతిగా ఇంతవరకు ఉండిన జనరల్ సొడ్డుగారు రాజీనామానిచ్చినారని వార్తవచ్చినది వారికి ఆరోగ్యము బాగులేనందువల్ల మానుకొన్నారని ఇటాలీయాధికారులనుచున్నారు. సొడ్డుగారిస్థానంలో జనరల్ కావెల్లెరో గారు ఏర్పాటుచేయబడినారు వీరు ఇదివరలో మార్షల్ బడాగ్లియో గారిస్థానంలో జనరల్ స్టాఫ్ యొక్క ప్రధానాధికారిగపోయిన డిసెంబరు ౬ వ తేదిననే నియుక్తులైయుండిరి. ౧౯౨౫ నుండి ౧౯౨౮ వరకు వీరు ఇటాలీయ ప్రభుత్వముయొక్క యుద్ధశాఖ అండర్ సెక్రెటరీ

౧౨ వ పేజి చూడుడు

సంస్థానములలో నా పర్యటన అనుభవములు

★

★ శ్రీ మం. రామచంద్రరావుగారు ★

మహబూబునగరం జిల్లాపర్యటనసందర్భమున ఆంధ్రసంస్థానములను చూచేఅవకాశము నాకుచిక్కెను. వనపర్తి, గోపాలపేట, జటప్రోలు, అత్మకూరు, ఈ నాలుగుసంస్థానములు మహబూబునగరంజిల్లాలో చేరినవి. గద్వాల రాయచూరుజిల్లా (గుల్బర్గాసుబా)లో చేరినది. ఈఅయిదుసంస్థానములపరిస్థితులను చూచితిని. పూర్వము ఒకానొకప్పుడు ఈసంస్థానములు సర్వవిధముల ఉత్కృష్టదశననుభవించి, విద్యాపోషణలోను, సుపరిపాలనలోను పేరుప్రతిష్ఠలుగాంచి ప్రజానురంజకముగానుండినవి. ఈ సంస్థానములు మాడవముతోనే జ్ఞప్తికివచ్చును. కాని నేటి ప్రజాహితముఅపేక్షించు ఏకార్యకర్తకూడ పూర్వకాలపుముచ్చటతో సంతృప్తిపడజాలడు. నేడుదేశముఎదుర్కొనుచున్న అవసరములకు ప్రజాసముదాయమునకు నేటిపరిస్థితులు సంతృప్తికరముగా నున్నావాలేదాయని పరిశీలించవలసివస్తుంది. ఈదృక్పథముతో సమస్యలపైనాలోచించగా ఒకటిరెండుసంస్థానములుతప్ప మిగతసంస్థానములన్నియుతమకు, తమకుటుంబములకు సౌఖ్యములు, భోగభాగ్యములు వినోదములు సమకూర్చే వస్తుసామగ్రిగాభావించబడుచున్నవి. పన్నులుచెల్లించే ప్రజలఅవసరములను పూర్తిచేయుబాధ్యత తమపైనున్నదని ఏగురుతమహృదయములలోని ఏ కోశములోకూడతలచుటలేదు, సంస్థానములు! తమనున్నందున ప్రభుత్వాధికారములన్నియు తమకుసంక్రమించినవని తలచువరు. ప్రభుత్వమువారివిధులన్నియు ఈసంస్థానములపైనపడవా? జాగీర్దారుసంఘమువారు ఒకతీర్మానమే ఈవిధముగ చేసినపుడు, ఈ సంస్థానప్రభువులు ఈవిధముగ అభిప్రాయ పడుటలో విస్మయములేదు. సంస్థానములలో తమకుఎంత, ఏవిధముగ ఎక్కువరాబడికలుగుతుందో అన్నివిధాల అంతపెద్దమొత్తములను తమప్రజలనుండి రాబట్టుకోవడమే వీరిముఖ్యఆశయమైపోయినది. రాబడి సరాసరిగ రాబట్టుకొనుటకు, తమఅధికృతఅధికారమును నిలబెట్టుకొనుటకు అవసరమున్న కొన్నిప్రభుత్వశాఖలున్యాయస్వరూపమున నెలకొల్పబడినవి. పోలీసుశాఖ, న్యాయశాఖ, మాలుశాఖ యివిముఖ్యమైనవి. మాలుశాఖనిర్వర్తించేపనులలో ముఖ్యము శిస్తువసూలుచేయడము. ఈ మాలుశాఖకు పోలీసుశాఖమున్నసునవి సహకారిగఉండి ప్రభువులఅభీష్టములను ఈడేర్చుటకు తమశక్తులను సర్వకాలసర్వావస్థలయందు ఉపయోగపరచుచుండును. ఇకనిర్మాణశాఖల ఏర్పాటులప్రశక్తియే ఈసంస్థానపుయజమానులకులేదు ఖాల్సాలో జిల్లాబందిఅయి, సక్రమపరిపాలనపద్ధతులుఏర్పడి, ౭౫ సంవత్సరముల కాలమైనను, ఈసంస్థానములలోయింకను వెనుక టిముసలమ్మలుచెప్పుకొనే ఎన్నియోచిత్రవిచిత్రములు జరుగుచునేయుండును, మితిమీరినపన్నులు, మళ్ళివాటిపైన అక్రమపన్నులు వేరు. గద్వాలసంస్థానములో పండితసత్కారమునకై రైతులనుండి రుంకి (౧-౬ చొప్పున (౫-౨) వేలవరకు వివాళములను పేరవసూలుచేయబడుచున్నవి. ప్రజలతోక్రమపద్ధతివచ్చేపన్నులుతిరిగి ప్రజాసౌకర్యములకు వినియోగపడవలెను కాని వినోదములకు దుర్వ్యయముచేయకూడదనే ఈశీ ‘జాలలోపక్తిలేకకముగవిరాళంలువసూలుచేయుటఎక్కడి న్యాయము? సంస్థానకేంద్రమగు గద్వాలరోడ్డులను ఒకపర్యాయముచూచిన ఎంతచక్కగపరిశుభ్రముగనున్నది. గ్రామాదులరాకపోకలసౌకర్యమునకైఎంత చక్కటిఏర్పాటున్నది బోధపడగలదు ఈసారిమొత్తము సేటులో రోడ్లుబాగుపరచుటకు ౨౫౦ రూపాయిలు ఆంగీకరింపబడినవని తెలిసెను. గద్వాలసంస్థానకేంద్రములోని ఒకవీధిచక్కబెట్టుటకే ఈపైకముసరిపోదు. ౹ గాను మునకు రెండుమైళ్ళదూరమున ఒకఆస్పత్రి. అచటనే ఒకప్రసవశాలనిర్మింపబడినది. గ్రామవాసులు, ముఖ్యముగారోగపీడితులు అంతదూరము వెళ్లుటకు ఎంతప్రయాసఅగునో, కొన్నికొన్ని సంస్థానములలో ఈదవాఖానాలు, డాక్టర్లు, రాజకుటుంబములకు దాసీదాసజనులకై ఉపయోగపడుటకున్నవని అచటిప్రజలు అభిప్రాయపడుచున్నారు, కొన్ని సంస్థానములలో స్వాతంత్ర్యాభిప్రాయములుండి స్వేచ్ఛగామాట్లాడుకొనే వ్యక్తులస్వాతంత్ర్యము అణగంటిపోయినది. గ్రంథాలయములు, పఠనాలయములు సంస్థానపురంద్రోహుల ఉత్పత్తిస్థానమనునెపముపైన పబ్లిక్కుగ్రంథాలయములను క్లోజు తనస్వాధీనపరచుకొని చాలకట్టుపాటుతో నడిపించుటకు ప్రయత్నించినను, ఆఏర్పాటుకూడసాధ్యపడదనితలచి కాబోలు ఏండ్లతరబడినుండి అలాటిసారస్వతాలయమును బంధించివేసినారు. కొల్లాపురంలోమూతబడిన ఒకగ్రంథాలయమును నేనుచూచితిని.

పోలీసుబెదురు

కొన్నికొన్నిసంస్థానములలో ప్రజాహితకార్యకర్తలు ఎవ్వరైన అచటిప్రజలఅవసరములు సితిగతులుచూచుటకు వెళ్లిన పోలీసుదళమంతా ఆకార్యకర్తలను వెంబడించి ఏసంగతి అరసుకొనే వీలులేకుండాచేయుదురు. పోలీసు వెంబడింపడమువల్ల ప్రజలకుభీతికలిగి తమవాక్కెద్దనుమూసివేయుదురు, ఈలాటిఅనుభవమ్మునాకు గోపాలపేటలో కలిగినది ఆచిన్న గ్రామంలోనున్న పోలీసుదళమంతా నేనుగ్రామమునుచలువరకు వెంబడేవుండినందున రైతులయిండ్లకు వేరువేరుగా నేనువెళ్ళినను, వారుఅదృశ్యమును చూచి నాతోమాటలాడుటకే జంకిరి. తుదకుఆరైతులలో ఎవ్వరో తెలివిగలవారొకరు తమకష్టములన్నిటిని విపులముగావ్రాసి కాగితమును తెచ్చి కాగులోపడవేసిరి.

గ్రామోద్ధరణ కార్యములు

ఆత్మకూరు చిన్నసంస్థానము ఇంతవరకు ఋణబాధలోనున్నదని తెలిసినది అయినను నిర్మాణకార్యక్రమాలకై ఎక్కువశ్రద్ధ చూపుచున్నది. విద్యావిషయములో స్థానికపాఠశాలవదిపింపబడుచున్నది. గ్రామములలో ప్రాథమికపాఠశాలలు కొన్ని ఉన్నవి. దవాఖానాపబ్లికు అందుబాటులోనున్నది, అనాథాశ్రయము నెలకొల్పబడియున్నది. అందులో జాతిమతభేదములను పాటించక బాలురను, బాలికలను చేర్చుకొనుచున్నారు. పంచపరిశుభ్రత, ఆరోగ్యము, వస్త్రములుమున్నగు సౌకర్యములకు సరిగా ఏర్పాటుచేయబడినవి. పెట్రోమ్యాక్సు లైట్లు వెలిగించబడుచున్నవి. హరిజనవాడ వీధులువీధులుగా నిర్మింపబడి పరిశుభ్రముగా ఉంచబడినవి. వీటికన్నిటికి రాణీగారిపోషణ, తాలూక్దారుగారి శ్రద్ధయని తెలిసినది. తాలూక్దారుగారు సంస్థానప్రజల ప్రేమను మూరగొనగలిగినారు ఇంకా అభివృద్ధికి ఎన్నియో అవకాశములున్నవి. ఈ సంస్థానపు అధికారులు ఇదేధోరణిలో అభివృద్ధిదాయక పనులకు ప్రాముఖ్యమిచ్చుచు నిర్మాణ కార్యక్రమములను పెంపొందించిన, ఈసంస్థానము చిన్నదైనను ఇతరసంస్థానములకు మార్గదర్శికావచ్చును ప్రజాక్షేమమునకై తాలూక్దారుగారికి అవకాశము కలిగించుచున్న శ్రీరాణీగారిని నేను అభినందించుచున్నాను.

తప్పుడు ఉత్తరువులు

వనపర్తి సంస్థానము కొంతవరకు గానిలోవున్నది' నట్టబద్ధముగావుండి ఖాల్సాయిలాఖా మేరవరకు పరిపాలనావిధాన మున్నదని తలచవచ్చును, ఈ సంస్థానములో విరివిగారోడ్లున్నవి. హైస్కూలువరకు విద్య ఏర్పాటున్నది ప్రాథమిక పాఠశాలలున్నవి. పెద్దపెద్ద తటాకములు మున్నగు నీటివసతులున్నవి. కీ.శే. లగు శ్రీ౹౹ రాజారామేశ్వరరావు బహద్దరువారి కాలముననే ఈ పనులు అభివృద్ధిపొందిరని. వాల్లు, అయిదు సంవత్సరములక్రిందటివరకు కొన్నికొన్ని అన్యాయపుపన్నులుండెను. అలాటిపన్నులు యిప్పుడు తొలగిపోయినవని తెలిసి సంతసమైనది. ఈయిలాఖా ప్రజలకు స్థానికాధికారుల తప్పుడు ఉత్తరువులవల్ల అప్పుడప్పుడు బాధలుకలుగుచున్నవని తెలిసెను. యీలాటియిక్కట్లు ఖాల్సాప్రజలకుకూడ కలగుట సహజమే.

సంస్థాన ప్రజలయెడ ఆంధ్రమహాసభవిధి

తెలంగాణాలోనున్న ఇతరజాగీర్లముచ్చటను ఎత్తుకొనక సంస్థానములవిషయమున ఆంధ్రమహాసభవారు కలుగజేసికొనుచున్నారని ఈ సంస్థానప్రభువులు దురభిప్రాయపడకుందురుగాక! ఇతర పెద్దజాగీర్లుకాని, చిన్నజాగీర్లుకాని ఈసంస్థానాలకన్న ఎక్కువ అన్యాయములందు హీనస్థితిలోనుండవచ్చును. అజాగీర్లస్థితివేరు ఈసంస్థానములస్థితివేరు. ఈసంస్థానములలోనున్న ప్రశ్నించలేనిపోయిన పరిపాలనావిధానము ఉన్నతస్థాయిలో నేర్పడి, అచటిప్రజలవేయినోళ్ళపొగడ్తలకు ఆస్పదమై రాష్ట్రములోని యితరజాగీరు, మక్తాలకు ఆదర్శప్రాయమైనవిగా ఉండవలెనని ఈ సంస్థానములతో ఆంధ్ర మహాసభ ఆశించుచున్నది. అందుకని ఆంధ్రమహాసభకు ఈసంస్థానముల సందర్భమున ఎక్కువ హక్కువున్నదని నా అభిప్రాయము. అసంఖ్యాకప్రజలు దుర్భర స్థితిలనుండి పీడింపబడుచున్న సంగతులు తెలియక ఇంతవరకు ఊరుకొని ఉండలేదు. మారుచున్న కాలమును సంస్థానప్రభువులు గుర్తెరిగి కాలానుకూలముగ తమపద్ధతులు మార్చుకొందురని ఇంతవరకు ఆంధ్రమహాసభ ఆశించినది. ఇకముందు ఈ యిలాఖాలోని నోరులేని బీదప్రజలను వారి విధివశమునకు వదలివేసి ఊరుకొనుటచే ఆంధ్రమహాసభ తన విధ్యుక్తధర్మములను వదలివేసినదనిపించును. ఆంధ్ర సంస్థానప్రభువులు సత్పరిపాలనావిధానములను నెలకొల్పి అచటి బీదప్రజలకు తాము ధర్మకర్తలమనియు, ట్రస్టీలమనియు, తమ బాధ్యతలను నెరవేర్చుటకు కాలమాసన్నమైనదనియు తలచి పన్నుల భారమును తగ్గించి, అన్యాయపుపన్నుల తొలగించి, నిర్మాణకార్యక్రమములకు ఎక్కువప్రాముఖ్యమిచ్చి చిరస్థాయిగా తమ తమసంస్థానములను ఏలుచుండగలరని అచటి కోరుకొని బీదప్రజలపక్షమున నేనువినయవిధేయతలతో వేడుకొనుచున్నాను.

కొన్నె (జాగీరు)

(ఒకవిలేఖరి)   ౨౬–౩–౫౦ఫసిలి

పాఠశాల

ఈగ్రామము జనగామతాలూకాలో నున్నది. శ్రీ రాజరాయరాయాన్ బహద్దరుగారిజాగీరు. ఇచట సుమారు ౪౦౦ఇండ్లును, ౨౦౦౦జనసంఖ్యయుగలదు. ఈయూర నొకపాఠశాలగలదు. ఇందు తెలుగు ఉరుదుభాషలునేర్పబడుచున్నవి. పిల్లలసంఖ్య ౧౫౦వరకున్నది. కాని శ్రద్ధాపద్ధతుల లోపమువలన ప్రస్తుతము పాఠశాలయంత వృద్ధిలోలేదు. శ్రద్ధాపద్ధతులు సక్రమముగానున్న చో త్వరలో వృద్ధికిరాగలదు. రెండు సంవత్సరముల నుండి శ్రీ జాగీరువారు కొంత ద్రవ్యసహాయము చేయుచున్నారు. కాని యదిచాలదు. తగు సహాయమొనర్చి పాఠశాలను సక్రమముగానడపినయడల జాగీరువారు ప్రజలకు మిక్కిలి మేలుచేసినవారలగుదురు.

టప్పా

జాగీరువారి ప్రోత్సాహమువలన ౧ ఇసుఫందారునుండి ఇక్కడ పరీక్ష టప్పా నెలకొలుపబడినది. ఇందుచే గ్రామవాసులకేకాక చుట్టు గ్రామాదులవారలకు కూడ సౌకర్య మేర్పడినది. ఇంతవరకు ౫మైళ్ళదూరమునగల చేర్యాలటప్పాఖానానుండి తపాలజవాను (పోష్టుమ్యాన్) వారమునకొకటి రెండువారములకో యొకసారివచ్చి జాబులపంచుచుండెను. జాబులు సకాలమునను చేరకపోవుటచేత యొకానొకప్పుడు నష్టము కూడకలుగుచుండెను. ఇప్పుడది తప్పినది.

పారిశుద్ధ్యము

గ్రామములో కొన్నివీధులయందు పారిశుద్ధతలేదు. పెంటకుప్పలచేతను, పిల్లల శౌచములచేతను నిండియుండును. యీ యపరిశుభ్రతవల్లనే సంవత్సరమునకో లేక రెండుసంవత్సరములకో యొకసారి కలరా మున్నగురోగములు వ్యాపించుచున్నవి. ప్రజలేమోరోగములు దేవతాప్రభావమున కలుగుచున్నవనియు కోళ్ళను గొర్రెలను దున్నలను బలిగాపెట్టుచు ఉత్సవములుచేయుచు వ్యయప్రయాసములను లోనగుచుందురు. కాని [illegible]

చెరువు

ఈయూరిప్రక్కన ఇదివరకెన్నడో గండిపడి నిరుపయోగమైయుండె చెరువుకలదు. దానిని ఇప్పుడు ప్రభుత్వము ౫౦౦౦ రూప్యములు వ్యయపరచి గుత్తేదారుద్వారా గండిపూడిపించి బాగుచేయించియున్నారు. గుత్తేదారులకు ఈ పనిసంగతి బాగుగా తెలియదనియు, ఆయన పని గట్టిదికాదనియు, కట్ట బలహీనముగా నున్నదనియు, కొందరభిప్రాయపడుచు సర్కారువారు చెరువునుపరిశీలించి గట్టిపని చేయించుటకై యాశించుచున్నారు.

జోగిపేటలో వైదిక ధర్మప్రచారము

౧౦–౧–౫౧ఫ. రోజున ప్రాతఃకాలము హైదరాబాదునుండి శ్రీమాన్ పండిత నరేందరుగారు మరియు రఘునాథ్ సింగు పండితులు ౧౧౺ బస్సుకువచ్చేసిరి. అధికజనసంఖ్యలో జోగిపేట ఆర్యసమాజమంత్రిగారు వారికి స్వాగతమిచ్చి మోటారుపై బ్యాండు వాద్యములతో పుష్పవర్షము కురిపించుచు పెద్దబజారునుంచి ఊరేగింపుతో తెచ్చిరి. సేల్లు మొదలయినవారు పుష్పమాలలవైచుచు ఓంకారధ్వనులను ప్రయోగించిరి తర్వాత పండితనరేందరుగారు జండావందనము గావించిరి. అచ్చట సుమారు ఐదువందల జనముండిరి.

సాయంకాలము ౭౺గంటకు శ్రీ పసురావు వకీలుగారి అధ్యక్షతను శ్రీమాన్ పోకల వెంకన్న మహాంకాళ [illegible] గుప్తగారి దుకాణంలో సభ [illegible] సుమారు వేయిమంది [illegible] రఘునాథ్ సింగుగారు ఐకమత్య[illegible] యు మద్యపాననిషేధములను గురించి ౭౺ గంటనుంచి ఎనిమిదిగంటలవరకు భజన మహా ఆనందముతో సలిపిరి. తరువాత మన పండిత నరేందరుగారు ఆర్యసమాజమనగానేమి మరియు సమాజమును ప్రజలెట్లు భావింపవలెను. అనువిషయములను సామాన్యజనానందమగునట్లు తెలిపిరి.

౧౧–౧–౫౧ఫ. రోజున మాణిక్యప్రభుమందిరములో పండిత గోపాల్ రావు వకీలు హైకోర్టు గారి అధ్యక్షతలో సభజరిగెను.

బద్ధారము

పంటల లోపములు

(స్వ. వి.)   ౧౦–౪–౫౦ఫ

మెదకుజిల్లాలోని మాబద్దారము రైతులచరిత్ర దినదినమొకగండముగ నేర్పడుచున్నది, పంటలు సక్రమముగ ఫలించకతలపులు పంచనామాలు సక్రమముగ జరుగక దండుగలుపడి నానా అవస్థలకు గురియైతిమి. పంచనామాలుఅయి మూడువంతు పన్నులు పడినవి వాయిదాలైనవి. దండుగలు ప్రతివత్సరము, జమాబంది యైనతరువాత వసూలుచేయ ఈవత్సరము ఇప్పుడే వసూలుచేయుటకాజ్ఞలు కావించబడెను.

౭–౪–౫౦ తేదివ పగలు ౩గంటలవేళ వడ్డె బూమయ్య, వడ్డెచ్చయ్య యనువారల పన్నువసూలుకై గ్రామోద్యోగులు వారియింటిముందరకువెళ్లి చావుడప్పుకొట్టుచు పిడకలతంపి మండించి అపరకర్మను ప్రారంభించి వాచాభీభత్సమును చేసిరి. రైతుఅప్పుడు పశువులనుఅమ్మి పన్నుచెల్లించెను. పశువులులేకున్న, ఆత్మహత్యయో మరి యేవిధముగ పరిణమించియుండెడిదో!

తరిసేద్యమునకై గ్రామరైతులయుక్తము నీళ్ల పంచనామాచేసి తరీసేద్యముచేయుట శాసనప్రకారము విధియైనను మాగ్రామమున అట్లుజరుగక గిర్దావరు గ్రామోద్యోగుల కలిసియే ఎవరికి తెలియకుండగనే, తైబందిచేసుకొనుటయు తుదకుదినమంతకష్టపడుచు కూలీలకైనను ఇట్టిఅవకాశము కలిగించక పోవుటయు, తుదకు చెరువులో పశువులకు, మాకు త్రాగుటకుకూడా నీరులేకుండచేయుచున్నారు, మాగ్రామమున భావులుగూడాలేవు. ఈవిషయమును దౌరావచ్చిన ఉద్యోగులకుదరఖాస్తులు యిచ్చుకొనినను ఫలితమున్నయగుపడదు.

శంకరంపేటలో నిన్నటి ౬–౪–౫౦తేది సాయంత్రము ౬–౩౦గంటలవేళ తుమ్మలరామయ్యయను నొకరైతు గడ్డివామునుండి రైతు లేనిసమయమున ఇద్దరువెట్టివాండ్లు చొప్పకట్టలు తీసుకవెళ్లిరి, అచ్చటనున్నవారు మందలించినను వినక తమకు అమీన్ సాహెబుఆజ్ఞ గలదని ప్రత్యుత్తరమునొసగిరట. కొంతకాలమునకు రైతువచ్చి జరిగినవార్తవిని స్వయముగ తానువిషయమును తెలిసికొనపోలీసుఅమీన్ మోహీబు గారు తెచ్చినచప్పడు ఎడ్లకొరకు తీసుకవెళ్లినారనియు అమీన్ గారిఆజ్ఞప్రకారను ఈవిధముగజరిగినదనియు తెలిసినది.

రాత్రిపాఠశాల

పోలీసునాకేదారు బెదరింపు

(విలేఖరి), చొప్పదండి   ౫–౪–౫౦ఫ

ఇది కరీంనగరంతాలూకాలోనిది. ఇచటరాత్రిపాఠశాల నడుపబడి సుమారు ౪౦ మంది వయోజనులకు విద్యాభ్యాసము చేయబడుతున్నది. పగలెల్ల వ్యవసాయము మొదలైనవృత్తిపనులు చేసుకొనువారికి దీనిలో ఆశ్రయమివ్వబడి విద్యాదానము చేయబడుతున్నది. స్థానికయువకులు అత్యుత్సాహముతో పాఠశాలను నడుపుతున్నారు. ఐతే కొందరి సర్కారీఉద్యోగులచే అంతరాయాలు తేబడుతున్నవి. పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టరు వచ్చిపోయినతర్వాత ౧–౪–౫౦ఫ. నాటిరాత్రి ౯ గంటలకు పాఠశాలను నడుపుయువకులు లేనప్పుడు ఈగ్రామంలోనున్న పోలీసునాకేదారు బడిలోకివచ్చి విద్యార్థులనందరిని నోటీకివచ్చిన బూతులుతిట్టి మిమ్ములనందరిని జేలుకుపంపిస్తానని, ఎందుకు దీ లోకివస్తున్నారని బెదరించెనని తెలియవచ్చినది.

౪–౫౦ఫ. వాడు గిర్దావరు ఈగ్రామంలోని ఒక–కోమటిపిల్లవానిని (కొమురవెల్లి శంకరయ్య)తనయింటికిపిలిపించుకొని ఇదేసూ్కలువిషయము బెదరించివాడని తెలియుచున్నది.

పండిత నరేంద్రుగారి రాక

ఒకవిలేఖరి)   సంగారెడ్డి, ఇస్ఫందారు౯

జోగిపేటకార్యములను నెరవేర్చుకొని వాగ్దానమునకు ఒకరోజు మొదలే పండిత నరేంద్రగారు ఈపురమునకు వచ్చిరి ప్రభుమందిరములో ౯౺గంటలకు వారు, మతమనగానేమి! వివిధమతములుండుటచే కలుగు భేదములు? ఐకమత్యమనగానేమి! మనయందు ఐకమత్యబలము లేకపోవుటకు కారణమేది? హరిజనుల దూరముగానుంచుటవల్ల కలుగునష్టములు మరియుకష్టములు?" అను విషయములనుగూర్చి వైదిక ప్రవచనము చేసిరి.

మహాభారత–రామాయణ మరియు మొదలగు రసవంతవీరచరిత్రల సామెతలతో తగురీతిగా ప్రవచించిరి.

స్ఫోటకపు టీకాలనుండి తప్పించుకొనుటకు ఉపాయము

పిల్లలను చేలలో రాత్రంతయు దాచియుంచుట

(ఒకవిలేఖరి)   మల్లకపల్లి ౧౧ ఇస్ఫందారు

వరంగల్ జిల్లాలోని మామల్లకపల్లి గ్రామమునకు తేదిగురువారముతా మంగళవారము సాయంత్రం ౫గంటలకు స్ఫోటక టీకాలు తీయువారు, ఒకచప్రాసీయువచ్చి గ్రామచావడిలోదిగిరి. ఈసంగతి రాత్రిగంటలకు గ్రామము తయారెలసెను. తెల్లవారుసరికి ఇదివరకు టీకాలుతీయించుకొనినబడిబాలురుతప్ప గ్రామములో టీకావేయుటకు బాలబాలికలొకరేని చిక్కరైరి. ఏమైరి? ఏమున్నది. బాలబాలికలను వారి తలిదండ్రులు చేలవద్దను, బావులవద్దనుదాచియుంచిరి. సాయంకాలమైదుగంటలవరకు వెంతయోశ్రద్ధవహించగా సుమారు ౧౫మంది బాలబాలికలుచిక్కిరి. టీకాలు వేయబడెను. ఇదియును గ్రామపెట్టివారిశ్రద్ధ. చుట్టుపక్కల ప్రతిగ్రామము గ్రహించవలయును, సాయంత్రము చేచకుబరారు గారు రెండవగ్రామము వెళ్ళినను. బాలురు, నమ్మించి రాత్రికివచ్చి ఇండ్లలోప్రవేశించి

చతుష్పాదకుక్కుటము

(ఒకవిలేఖరి)   మల్లకపల్లి, ౧౧–౪–౫౦ఫ.

ఈగ్రామము వరంగల్ తాలూకాలో చేరియున్నది. ఈయూరులో అనంచ వెంకటేశమను వతనియింట ఒకకోడిపెట్టపొదుగగా దానిపిల్లకు నాలుగుకెక్కలు, నాలుగుకాళ్లునుండెను, కొంతసేపటికది మరణించెను వింతనువీక్షింప పొరుగు సమీపగ్రామస్థులును వచ్చినవారలు లెక్కకుమిక్కుటము, సాయంకాలము అది పూడ్చిపెట్టబడెను.

టీకాలుతీయుదురని భయముచే రెండవరాత్రి కూడ ఊరుబయటనే పాపములని బాలలవు తలిదండ్రులు దాచియుంచిరి.

బడి

ఇచట ఒకప్రాథమికపాఠశాల, ఒక ఉపాధ్యాయుడే నున్నాడు. పాపము ఉపాధ్యాయుడు గ్రామపౌరుల నవనాగరికతను దూరముచేయ తగుశ్రద్ధవహించి బాలురకు విద్యయు గ్రామజనులకు నీతిబోధయు చేయుచున్నాడు. వరంగల్ పట్నమునకు ఈగ్రామము సమీపమునందున్నను గ్రామపౌరులింత అవివేకులును, నవనాగరికతకు దూరస్థులునగుట హాస్యాస్పదము,

ఆర్యసమాజ ప్రబోధము

మధిర, ౧౨ జనవరి

నేడుసాయంత్రము ౪½గంటలకు ధర్మశాల యందు ప్రముఖపురజనులసభ జరిగినది. సార్వదేశిక ఆర్యప్రతినిధిసభప్రచారకులగు శ్రీ పం॥ కేశవార్యశాస్త్రిగారుపన్యసించిరి. ఈపూర్వము, ఈ తాలూకాలో ఆర్యధర్మప్రబోధకులువిచ్చేయుట కిదియే ప్రథమపర్యాయము. ఆర్యసమాజముప్రపంచసేవచేయుటకేపుట్టినదనియు, సర్వకాలసర్వావస్థలయందు మార్పుజెందకుండానుండు నియమములీసమాజమునకున్నవనియు, శిక్షితుల సభ్యుల ధ్యేయము ఇదియేననియు, శాస్త్రిగారు బోధించిరి. ఆర్యసమాజముచే పలుపలువిధముల యపోహలబడు సాధారణజనులకుకూడా మనసుకెక్కునటుల వేదాదిశాస్త్రప్రమాణములతో, ఆర్యసమాజపు ఆరవనియమముపైబోధజేసిరి. సంసారమునందుకలుగుచున్న కష్టనష్టములు ఖపరితాపములన్నీ సాముాజిక, ఆత్మిక, శారీరకలోటుపాటులచేతనే కలుగుచున్నవనియు, వీటిలో పరివర్తనముజెంది ఉన్నతికిరానంతవరకు జాతి, దేశము బాగుపడజాలదనియు సోదాహరణముగా వినుటకింపుగా దీర్ఘోపన్యాసమిచ్చిరి. సభాంతమున శ్రీ మిరియాలనారాయణగుప్తగారు, శ్రీకోలవపల్లి శేషగిరిరావువకీలుగారు సభికులకు, శాస్త్రిగారికి ధన్యవాదములిచ్చుచు వైదికధర్మపు శ్రేష్ఠత్వమునుగొనియాడిరి. సభికులందరిహృదయములు వేదామృతముచే ప్రపుల్లితములైనవి. శాంతిపాఠముతోసభముగిసెను.

మిరియాలనారాయణగుప్త

ఓరుగల్లుజిల్లా ద్వితీయాంధ్రమహాసభ

ఓరుగల్లుజిల్లాసభ కార్యదర్శిగారిట్లు వ్రాయుచున్నారు:

౨౩-౩-౫౦ ఫసలీతేదీన మేముప్రకటించిన ప్రకటనలో ఓరుగల్లుజిల్లాద్వితీయాంధ్రమహాసభ మానుకోట తాలూకాలో జరుగునియు. ఆహ్వానసంఘముస్థాపింపబడినదనియు, మరియు త్వరలో పరిశీలనానంతరము స్థలనిర్ణయముచేయబడుననియు ప్రకటించియుంటిమి. కావున స్థానికబాధ్యతగల ప్రముఖులతో సంప్రదించినతరువాత జిల్లామహాసభను ఈదులపూసపల్లి అనునొక గ్రామమీమయందు జరుపుటకు నిశ్చయింపబడినది. ఈ

ఖమ్మంమెట్టులో దౌర్జన్యము

కత్తితో ముగ్గురినిపొడుచుట

ఖమ్మంమెట్టు, జనవరి ౧౧

నిన్నటిరోజున ఖమ్మంమెట్టుగ్రామసమీపమున ఒకఅరబ్బు ముగ్గురుమనుష్యులను కత్తితో పొడిచెను. వారు ప్రమాదముగావున్నారు. బ్రతికినమ్మకంలేదు. గాయపడ్డవారిని. అరబ్బును నేడుపుదయం ఖమ్మంమెట్టుపోలీసుస్టేషనుకు తీసుకవచ్చినారు. యీగ్రామములో పెద్దబజారుచౌకులో ఏకాదశిపుత్సవముగురించి గవర్నమెంటువారిఆర్డర్ పొంది ౧౫ రోజులువుంచుకోగ అందులకుకోటాకట్టిరి. నిన్నటిరోజు మహమ్మదీయుల పురుసుపుత్సవముపున్నందున కోటావిప్పమనిరి. వర్తకులువిప్పనందున అధికారులువిప్పించిరి. నేటిదినంవర్తకులు మార్కెటుదుకాణాలు బందుచేశారు. నైజాంలో అరబ్బులు ఆయుధములు వుంచుటవల్ల చాలాతీవ్రముమారుతున్నారు.

(ఆ-ప)

బ్రాహ్మణులకు గొప్పసంభావనలు

(మావిలేఖరి)

హైదరాబాదు(దక్కన్), ఇస్ఫందారు ౯ గత ౮ రోజులక్రింద శ్రీ రాజధర్మకరణ మహారాజబహదుర్ గారు కాచిగూడ తుల్జాభవనములో నూటముప్పదిబ్రాహ్మణులకు ఒకొక్కరికి ౫ రూపాయిలవంతునను, ౫౦౦ మందికి ఒకొక్కరికి ఒకరూపాయివంతునను శ్రీ ముత బాలాపరశాదు అడ్వోకేటుగారును దానములుచేసిరి. కాని బ్రాహ్మణులుమాత్రము గొనుకొనుచు ౫ రూపాయిలుఇచ్చినవి. పక్షపాతబుద్ధితో నిచ్చివారనియు, అందరికిని ఒకేరీతిగాయిచ్చినఎడల, అందరము తృప్తిపడేవారమనియు, వెళ్లుచుండిరి.

గ్రామము మానుకోటకురెండు మైళ్లదూరములో వున్నది అన్నివిధములసౌకర్యదాయకమైయుండుటచే ఈగ్రామమునందు సమావేశముజరుగుటకు నిశ్చయింపబడినది.

విద్యార్థులకు రాజకీయాల నిషేధము

న్యాయశాఖామంత్రిగారి హితవు

అఖిల హైదరాబాదు విద్యా మహాసభ

వరంగల్లులో జనవరి౧౧వ తేది సాయంకాలము సమావేశమైన అఖిల హైదరాబాదుఉపాధ్యాయ మహాసభలో అధ్యక్షతవహించి ఉపన్యసించుచు, న్యాయశాఖమంత్రిసయ్యద్ అబ్దుల్ అజీజుగారు భారతదేశంలో విద్యావిధానమును సంస్కరించవలసియున్నదని కొన్ని సూచనలు చేసిరి,

"ఉన్నతవిద్యకు యథార్థముగా ఉండవలసినంతదానికంటె ఎక్కువయగు ప్రాముఖ్యము ఒకనాడు యివ్వబడుచుండెను. ఆకాలములో మనసంఘము వికాసముజెందుచుండెను. అప్పుడు ఇట్లుజరుగుట తప్పనిసరిఅయ్యెను. దానివల్లమనకు తెలివిగలవారలు లభించిరి. అయిననుఒకప్రయోజనమునకు అనగా జీవికాసంపాదనకు ఒకసాధనముగామాత్రమే ఉన్నతవిద్యను అభ్యసించుట యనిన అదిమితిమించిన ప్రాముఖ్యమునిచ్చుటయే యగును. ఇట్టిప్రాముఖ్యమునిచ్చి దానిని అతివేగముగా వ్యాప్తిజెందించిరి. అట్టికాలేజీలవిషయంలో ఎక్కువశ్రద్ధవహించిరి. గ్రామప్రాంతములు వారలతో నిండిపోవుచున్నది- మనమిక అగి. పరిస్థితులనుసరిగా సవరించవలసియున్నది. అట్లని, ఉన్నతవిద్యను వెంటనే ఆపివేయవలెనని గాని, లేక సంస్కారమునుకలిగించుటకు సామర్థ్యములేనట్లుగానో లేక సామర్థ్యమున్నను చాల స్వల్పముగా ఉండునట్లుగానోచేసి జీవనాధారమునకు ఉపయోగపడునట్లుమాత్రము అట్టి సంస్థలనుచేసి, తన్మూలమున వాటి ఉదారలక్షణములకు పతనము కల్గించవలెననిగాని నా అభిప్రాయముగాదు."అని అజీజుగారు చెప్పిరి.

నేర్పవలసినవిద్య

ఇకచేయవలసినదానిని సూచించుచు అజీజుగారు పరిశ్రమలకు సంబంధించిన ప్రక్రియలనన్నిటిని నేర్పుటయు, సైన్సులో ఇపుడు తెలిసియున్న పరిజ్ఞానముయొక్క-సహాయముతో క్రొత్తపరిశ్రమాభివృద్ధికివలయు పరిశోధనలనుజరిపించుటయు అవసరమైయున్నదనిరి. దీనివల్ల నేడుసంఘములో ఆ సేపులనుబాధించుచున్న నిరుద్యోగబాధపోవుటకుతగినట్లుగా విద్యయు, పరిశ్రమలును వృద్ధిజెందుననిరి.

గ్రామవిద్య

ప్రాథమికవిద్య వ్యాపించవలసియున్నదనియు, సెకండరీవిద్యను క్రొత్తపద్ధతిపై ఏర్పాటుచేయవలసియున్నదనియు, గ్రామాలలో విద్యయందు గ్రామావసరములను ఎక్కువగాచేర్చవలెననియు, అయినను ఇందులో కూడ అంతకూడదనియు అజీజుగారుచెప్పిరి.

వర్ధావిధానముపైఆక్షేపణ

విద్యను ఈజీవనములో ఉపకరించునట్లు చేయుటసమ్మతమే. కానివిద్యార్థి ఏదోయొకచేతిపనినేర్చుకొని దానితోవస్తువులను ఉత్పత్తిచేయగల్గినంతమాత్రాన విద్యయంతయు పూర్తికాదని అజీజుగారుచెప్పిరి, ఆపద్ధతిలోతయారగు వాడు వస్తువులనుత్పత్తిచేయగలడేగాని 'పురుష'త్వము అతనియందుండదు. మరియు ఆవిద్యార్థినేర్చుకొని ఉత్పత్తిచేసేవస్తువులతోనే ఉపాధ్యాయుని జీతముకూడ వెళ్ళవలెననుటవల్ల ఉపాధ్యాయునికి జీతముచాలక తనపనియందుమంచి శ్రద్ధ లేకుండపోవుననియు, ఉపాధ్యాయునికి సమృద్ధిగా జీతమునేర్పాటుచేసి అతనిహోదాను మంచిస్థితికితెచ్చిననేగాని ప్రయోజనముండదనియు అజీజుగారుచెప్పిరి.

విద్యార్థులు-రాజకీయములు

విద్యార్థులు రాజకీయశాస్త్రమును చదువుకొనవచ్చునుగాని రాజకీయచర్చలలో పాల్గొనరాదనియు, ప్రభుత్వమునకుగాని, విద్యాశాఖాధికారులకుగాని వ్యతిరేకములైన ఆందోళనలను విద్యార్థులుచేయరాదనియు. చీటికిమాటికి విద్యార్థులు సమ్మెలుచేయుచుండరాదనియు, భిన్నమతస్థులమధ్య సామరస్యమును నెలకొల్పుటకు విద్యార్థులు, ఉపాధ్యాయులు శ్రద్ధవహించుచుండవలెననియు అజీజుగారు హితోపదేశము చేసిరి.

హైదరాబాదుకు సముద్రతీరము కావలెను

వ్యాపారసంఘములోచర్చ ప్రధానమంత్రిగారి ప్రయత్నము

౧౫ జనవరినాడు హైదరాబాదు చేంబర్ ఆఫ్ కామర్సు వారు సాంవత్సరిక భోజనవిందునకా సించిరి. అందు రై-ఆ-సర్ అక్బరు హైదరీగా రుపోల్గొనిరి వారికిస్వాగతమిచ్చుచు ఖా-బ-అహ్మదుఅల్లాదీన్ గారు ఇట్లుపన్యసించిరి"ఈవిందు పద్ధతికి ఇది మొదటిదిడవ ప్రధానమంత్రిగారికు టుంబమువారుపూర్వమునుండి వ్యాపారమందు ప్రసిద్ధిచెందినవారు అందుచేతవారిచ్చటికివచ్చుట చేత మనకుచాలా గౌరవముకలిగినది. ఈచేంబర్ ౧౮౧౮లో స్థాపింపబడినది, ముందురానున్న రాజ్యాంగసంస్కరణములలో ఒకసమితిపరిశ్రమాభివృద్ధికై ఏర్పడనున్నదనుట చాలాతృప్తినికలిగించినది. ముందుశాసనసభలో ౭౫ మంది ప్రజాప్రతినిధులుందురు.అందు పరిశ్రమవ్యాపారములపక్షమున ఇద్దరుసభ్యులుందురు ఆరెండును ఈచేంబరుపక్షమున ఎన్నుకొనబడినవారుగాఉండుట ఆవసరమని తెలుపుకొనుచున్నాము.ఇప్పుడుహైదరాబాదు మ-ఘు-వ-ప్రభువుగారి శ్రద్ధవలనేగొప్పఅభివృద్ధిలోనున్నది. శ్రీవారుయుల్క్‌పరిశ్రమలపై చాలఅభిమానముకలవారు. మనప్రధానమంత్రిగారి ప్రజ్ఞాబలములచేత దేశాభ్యుదయకార్యము లకు ద్రవ్యముసమకూర్చబడినది. హైదరాబాదు యుద్ధానికి అపారముగా సాయపడినది.

తూర్పుదేశాలమహాసభలో మనరైల్వేజనరల్ మేనేజరుగారున్నారు. వారుఅందు అమూల్యమైన సేవచేయుచున్నారు. యుద్ధకార్యములలో వారుచాలాపనిచేయుచున్నారు.తత్ఫలితముగాఒకస్థిరమైనస్థాయిసంఘముస్థాపింపబడనున్నది.

యుద్ధసహాయకసమితికి మనకర్నల్‌స్లాటర్, గారు మనవా, పౌరపరిశ్రమల మంత్రిగారికిసమాలోచకులుగా నియమింపబడుట చాల గొప్పవిషయము. ఈకాలములో వ్యాపారాభివృద్ధికి దారులుబాటలు చాలాఅవసరము. మనహైదరాబాదు రాష్ట్రానికి సముద్రతీరము కొద్దిగానైననుఉండుటఅవసరము. అట్లుండినమనము సముద్రముపైనను సహాయపడియుందుము"

ప్రధానమంత్రిగారికి ప్రత్యుత్తరము

తర్వాత రై-ఆ-సర్ అక్బర్ హైదరీగారుపై ఉపన్యాసానికి ఈక్రిందివిధముగా జవాబిచ్చిరి.

"మీఉపన్యాసములో నావిషయమైమాటాడినందులకు కృతజ్ఞుడనుగాఉన్నాను. బ్రిటిషుసప్లయిమంత్రివర్గమువారికిని సర్ అలెగ్జాండర్ గారికి నిస్వాగతమిచ్చుచున్నాను వారీసమయములోఇండియాకువచ్చినారు, హైదరాబాదుకూడ వారికి సంపూర్ణముగా సాయపడగలదు.

నిజాంప్రభువులువ్యాపారానికి మంచిదోహదమిచ్చినందున అదిబాగుగావృద్ధియగుచున్నది. నిజామలీఖాను గారు ౧౭౦౭ లో బ్రిటిషువారితో వ్యాపారసంధి చేసుకొనెను. మనప్రభువుగారికాలములో వారిశ్రద్ధావిశేషాలవల్లనే యీచేంబర్ అస్తిత్వములోనికివచ్చినది.

ముందుకాలములో రాజ్యాంగశాసనసభలో వ్యాపారులకు రెండుస్థానాలిచ్చినందున మీచేంబరువృద్ధికివచ్చిప్రాముఖ్యతవహించును. మీరుతృప్తికరముగా విస్తరింపబడినసంఘముగా ఏర్పడినచో మీచేంబరుపక్షాననే ఎన్నికలు జరుగవచ్చును.

హైదరాబాదు తూర్పుదేశాలసభలో ప్రాముఖ్యతవహించినదనిమీరుసరిగానే చెప్పినారు మరియు హైదరాబాదురాష్ట్రానికి సముద్రతీరముండుట అవసరముఅనువిషయములో ఇదివరకే మేముదానినిగురించి ప్రయత్నములు చేయుచున్నాము ఇప్పుడావ్యవహారమునంతయు బయటపెట్టకుండిన అదిమాదృష్టిలో ప్రప్రథమస్థానము వహించలేదనిఅనుకొనగూడదు మనకును బ్రిటిషువారికిఉండుసంబంధములో ఇప్పటిసమస్యలపైనను ముందుకాలపుసమస్యలపైనను గొప్పదూరదృష్టితోను, రాజనీతితోనుతీర్పుచేసుకొనవలసిన అవసరమిప్పుడు చాలకలదనిమాత్రము నేనుచెప్పగలను. అట్లుచేయుట బ్రిటిషువారికి మనరాష్ట్రప్రభుత్వమునకును ఉభయులకును లాభకారిగానుండును.

సనాతనసంఘము కేవలము మతసంఘమే

సనాతనధర్మ మహాసభయొక్క ఉపాధ్యక్షులగు వేంకటలాలు బదరుకాగారిట్లు పత్రికా ప్రకటనముచేసినారు

వంగపల్లినీలకంఠముగారు హిందూమహమ్మదీయులమధ్య రాజీకుదుర్చుటకై మాటలాడుటకు కాశీనాథరావువైద్యగారికి హిందువులపక్షమున ఎట్టిఅధికారములేదనియు వారుకాంగ్రెసువాదులుగాన అందుకుతగరనియు తెలిపియుండిరి. కానినాదృష్టిలో వంగపల్లినీలకంఠముగారు ఈవిషయముగా తెలియపరచుటలో చాలాతొందరపడినారు. సనాతనధర్మమహాసభ కేవలమొక ధార్మిక సంస్థ దానికి రాజకీయములతో నెట్టిసంబంధములేదు. సనాతనధర్మావలంబకులు కాంగ్రెసులోగాని మరియేయితరసంస్థలోగానిచేరుటకు అభ్యంతరములేదు, అందువలననే ఎందరోసనాతనధర్మమునుసరించువారు కాంగ్రెసులో, హిందూమహాసభలో పనిచేయుచున్నారు. సనాతనధర్మమహాసభవైపునుండి రాజకీయములజోక్యము కలిగింపజేసికొనుటమహాసభయొక్క నియమవిరుద్ధము. కాశీనాథరావుగారు కాంగ్రెసువాదులుగానహిందువులపక్షమున మాటలాడుటకు తగరనుటలో సనాతనధర్మమహాసభకు ఏవిధమైన మేలుజేసినవారలుకాజాలరు అదియునుగాక నీలకంఠముగారికి, సనాతనధర్మమహాసభ సభాసదులతో ఆలోచించకుండ ఈవిధముగా తెలుపుట కెట్టిఅధికారములేదు. ఈవిధముగా తెలుపుటను వారివ్యక్తిఅభిప్రాయముగనే భావించవలయును.

కోళ్ల ప్రదర్శనము

హైదరాబాదు నగరములో బాగెఆమ్మాలో ౧౮-జనవరినుండి ప్రతిదినము సాయంకాలము ౪ఘంటలనుండి కోళ్ళ ప్రదర్శనము జరుగును.

తొలగించబడిన విద్యార్థితో మాట్లాడినవారికి జుర్మానా

ఖమ్మం, ౧౩-౮-౫౦

ఈదినము ఉదయము క్రొద్దిదినముల క్రితమే జరిగిన సమ్మెసందర్భమున స్కూలునుండి తొలగింపబడిన ఒకవిద్యార్థితో ప్రస్తుతము తొమ్మిదవతరగతియందు జదువుచున్న యిద్దరు విద్యార్థులు ఏదో మాట్లాడుచుండగా దూరమునుండి ప్రధానోపాధ్యాయులు చూచిరి. వెంటనే ఆయిద్దరు విద్యార్థులను పిలిపించి ఒకొక్కనికి ౦-౮-౦ అణాలు అపరాధము విధించిరి.

(విలేఖరి)

సంక్రాంతిసందేశము

సికింద్రాబాదుఒప్పగింతపై బాజీకిషన్‌రావుగారిలేఖ

సికింద్రాబాదు (దక్కన్) జనవరి ౧౭

సికింద్రాబాదును హైదరాబాదు ప్రభుత్వంవారికప్పగింతురన్నవార్తవినగానే బాజీకిషన్‌రావువకీలుగారు సర్ అక్బర్ హైదరీ ప్రధానమంత్రిగారికి తంతిద్వారా అభినందన లంపుచు ఒకజాబునిట్లువ్రాసినారు:

"రెండుదినాలక్రిందట సికింద్రాబాదు అప్పగింతవిషయమైవింటిని. సికింద్రాబాదు పౌరులఅభిప్రాయమును ఇట్టిసమయముపై అభిప్రాయమునుగుర్తించుటకష్టము. అందుచేత నేనువ్యక్తిగతముగా నాఅభిప్రాయమును తెలుపుకొనుచున్నాను.

బ్రిటిషుప్రభుత్వమువారు నిజాముప్రభుత్వమువారు ఈవిషయములో ప్రజలఅభిప్రాయమును తెలుసుకొనుట అవసరములేదనితలచిరి, అందుచేత ఈజరిగినవిషయమును మేముఒప్పపెద్దసంక్రాంతిగావచ్చినది. సంక్రాంతిఅనగా తీవ్రమైనమార్పు. మాకుబ్రిటిషుపరిపాలనము ౧౫౦ ఏండ్లనుండి అలవాటైపోయినది. ఇకముందుమాపరిస్థితిపై మేముఆందోళనపడుట స్వాభావికమే. ఈమార్పువలన మాపరిస్థితి మరింతచెడ్డగానుండదనిఅనుకొందును. నేనుఈరాష్ట్రములో ౫౦ ఏండ్లనుండి జీవించుచున్నాను. అందుచేతనాపౌరత్వము బ్రిటిష్‌ఇండియన్ పౌరత్వముగా ఉన్నది. బ్రిటిషుఇండియాలో మాసోదరులుఅనుభవించుపౌరత్వహక్కులకై మేముశాసనబద్ధమగుపద్ధతిపై ప్రచారముచేసుకొనుటలో తప్పుచేసినవారముకామని తాము అంగీకరింతురనుకొందును. ఇదిమనసంస్థానము. మనపరిపాలకులు (వారిని దేవుడాశీర్వదించుగాక) హిందూస్థానీవారు అట్లున్నను బ్రిటిషుఇండియను ప్రజాస్వాతంత్ర్యమును సంపాదించుట. మాకనీసపుకోర్కెయైయున్నది

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర పుష్య శు॥ ౮
సోమవారము

జనాభా

జనాభా అను పదము ఇప్పుడు తెనుగులో వాడుకపదమై పోయినది. దీనినే ఉర్దూలో మర్దుంషుమారీ అనియు ఇంగ్లీషులో సెన్సస్ అనియు, సంస్కృతములో జనపరిగణన మనియు అందురు.

పదేండ్ల కొకమారు ప్రతిదేశము లోను జనుల స్థితిగతులను తెలుసుకొనుటకై లెక్కలపట్టీలను సిద్ధముచేయుదురు. దేశములోని జనులసంఖ్య వారి స్థితిగతులు పశువులసంఖ్య, ఇట్టి వనేక విషయముల లెక్కలను సిద్ధము చేయుదురు. ఇది ప్రపంచమంతటనుజరుగుచున్న పద్ధతి. దీనివలన పదేండ్లకాలములో దేశములో ఏమైన వృద్ధికలిగినదా లేదా? అని తెలిసికొని వృద్ధికానివాటిని సవరించుటకు వీలుండును.

జనాభా వ్రాయుపద్ధతి క్రీ. శ. ౧౮౭౦ నుండి ప్రారంభమైనట్లు కనబడుచున్నది. అంతకుముందీ పద్ధతి లేకుండెను. (౨౨౦౦ ఏండ్లక్రిందట హిందూ మౌర్యచక్రవర్తుల కాలములోమాత్రమే ఈ యాచారముండెను. వారి రాజ్యపతనానంతర మిది ఆగిపోయెను.) ఈపద్ధతి వలన పాశ్చాత్యులపారమైన లాభము పొందినారు. తమ దేశము పొరుగువారి దేశముకన్న విద్యలోను, వ్యాపారము లోను, సంపదలోను, ఆరోగ్యములోను సర్వవిధముల పైచేయిగా ఉండునట్లు ప్రతి ప్రభుత్వమువారును ఈ జనాభా లెక్కలను ఆధారముచేసికొనియే ప్రయత్నాలను సాగించుచున్నారు.

ఇతరదేశాల ముచ్చట్లు ఈవిధముగా ఉండగా మనహిందూదేశములో జనాభాకూడ కలహాలకు కారణమగుచున్నది. ఇదివరలో మసీదులముందర మేళము పట్టినందులకు తలలు పగిలినవి. గోవుల కోసినందులకు గొంతులు తెగినవి. ఇది మతకల్లోలపుముచ్చట. కొన్నియేండ్లనుండి మాభాష మంచిది మాదే మంచిదనిన్నీ మాలిపియేమంచిది, కాదు కాదు మాలిపితో సాటియగు లిపి యీ "చతురబ్ధిపరీత మహీతలంబు"లో లేనే లేదనిన్నీ వాదోపవాదములు పెంచుకొన్నారు. ఈ వివాదములో కత్తిగట్టిన కోడిపుంజులవలె కయ్యానికి కాలుత్రవ్వువారు ఉర్దూ హిందీభాషలవారు. ఒకరి భాష నింకొకరిపై మోపజూచుట, తమ భాషకై సర్వవిధాల పాటుపడి యితర భాషలను హేళనముచేసి కించెపరచి పాతాళలోకానికి (ఉఖ్చేజమీన్,)అణగ ద్రొక్కుట కొందరికి పరిపాటి అయిపోయినది.

ఇది యిట్లుండ యిప్పుడు జనాభాపై వాదోపవాదములు పెరుగుచున్నట్లు కనబడుచున్నది. బెంగాలులో హిందూ ముసల్మనులు తమతమ సంఖ్యలను పెంచుకొనుటకై ప్రయత్నాలు చేయుచున్నట్లు అధికార ప్రకటనలు బయలుదేరుచున్నవి. బ్రిటిషిండియాలోని వివిధమతస్థులు తమతమ మతస్థులకు జనాభాలో ఏవిధముగా లెక్క వ్రాయించవలెనో శ్రీముఖాల నిచ్చుచున్నారు.

ఇతర హిందూస్థాన ప్రాంతాల ముచ్చట యిట్లుండ మన హైదరాబాదులో జనాభా వార్తలు మరీవిపరీతముగా వినవచ్చుచున్నవి. జనాభాలో తోడ్పడు గ్రామాధికారులు, గ్రామాలలోని విద్యావంతులు వెట్టివారుకారు. జీతపు బంట్లుకారు, వారు ప్రభుత్వమువారికి గౌరవసేవచేసి తోడ్పడునట్టివారు. అట్టివారిని గౌరవ మర్యాదలతో అధికారులు పురస్కరించవలసిన వారైయున్నారు. వారికిబ్బందులు కలిగించకూడదు, కాని పదేండ్లనాటి సౌకర్య మీనాడు లేకపోవుట గర్హింపదగినదైయున్నది. ఉర్దూరాని తెనుగువారిని పట్టుకొని జనాభాగణితపు సేవలోనికి లాగి వారికి ఉర్దూ ప్రశ్నాపత్రములనిచ్చి వాటిని పూరించుటకై ఆజ్ఞాపించుట సరియైన పనికాదని యిదివరలోనే మేము అభిప్రాయమిచ్చియుంటిమి. ఇంతవరకది సవరణకాలేదని మాకు చాలావార్తలు వచ్చినవి. పదేండ్లక్రిందట తెనుగుఫారములిచ్చియుండిరట. ఇప్పుడెందుల కాయాచారమును తుడిచివేసినారో జనాభా శాఖవారు సమాధానము చెప్పవలసియుండును. ఉర్దూరానివారు ఆఫారములనుతీసుకొని ఏమిచేయవలెను. తెనుగురాని అధికారులకు తెనుగుఫారాలనిచ్చి వాటిలో పూరణకర్మనుచేయుటకై ఆజ్ఞాపించిన వారేమిచేయుదురు? ఇదంతయు ఈసప్‌కథలోని నక్క కొంగ విందులవలె పరిణమించును.

నక్కను కొంగ విందునకుపిలిచి రెండుకూజాలలో పదార్థములపెట్టినదట. కొంగతన పొడువుగల ముక్కుతో కూజాలోని తునకల నేరితిన్నది. నక్క బిక్కమొగమువేసి తన నెలవునకు పోయినది. మరికొన్నాళ్లకు నక్కకూడ విందుచేసినది. రెండు తట్టలలోవిందు పదార్థములనుంచినది. నక్క గబగబ మెక్కినది. కొంగ దిక్కులుచూచినది.

శక్యముగానిపనుల పర్యవసానమిట్లేయుండును. భాష తెలియనివారితో పనిచేయించిన కావలసినన్ని పొరపాట్లు సంభవించును. అప్పుడు జనాభా సంఖ్యలకు విలువయుండదు — జనాభావంటి ముఖ్యకార్యముల విషయమై — దాని లాభములు, దానిచరిత్ర, దానిని తీసుకొనుపద్ధతి, దానికై ప్రజల తోడ్పాటు ఎంత అవసరము అను సంగతుల నన్నింటిని ముల్కీభాషలలో జనాభాశాఖవారు వివరణగావ్రాసి విరివిగా పంచిపెట్టవలసియుండెను. తుదకు పత్రికలకైనను పైవిషయాలను గురించి వ్రాసిపంపిన పత్రికలును తోడ్పడియుండును. అవిధముగా చేసినట్లుకానరాదు.

శాఖనాటి యేర్పాట్లలోకల ఒక్క ముఖ్యలోపమును ప్రజలు నాటిమాటికి మాకు వ్రాసుకొన్న విషయము ఒక దిక్కుండగా హిందువులలో కొన్నిసంఘములవారు తమకు తోచినట్లుగా కరపత్రాలను ప్రకటించి ప్రచారము చేసుకొనుచున్నారు. ఆ కరపత్రాలు హిందూసమాజములో భిన్నభావమును కలిగించునవిగా కనబడుచున్నవి. కొందరు తమ కులాలపేరులను మార్చుకొనుచున్నారు. కులాలు మాసిపోవుటకు మారుగా విజృంభించుట కిదొకమార్గము. కొందరు తమకులసంఖ్యలను పెంచుకొన జూచుచున్నారు. ఇంతలో ఆర్యులు రంగమును ప్రవేశించినారు. వారి కరపత్రములో ఒకదానిలో నిట్లు వ్రాసినారు.

> "ఆర్యులందరును సహోదరులును ఆర్యశుభచింతకులును తమ మాతృభాష "హిందీ"అనియు, ధర్మము "వైదిక ధర్మము"అనియు, జాతి "ఆర్య" అనియు వ్రాయించగలరు. ... ... వైదికధర్మావలంబియగు ప్రతి పురుషుడును ఋషిసంతానమైనందున ఆర్యుడైయున్నాడు కావున జాతిచోట ఆర్యుడనియే వ్రాయించగలరు...... ప్రాంతీయ మాతృభాషలు కలవారు తమ తమ మాతృభాషతో పాటుగా అన్యభాషయనుచోట తప్పక హిందీ అని వ్రాయించగలరని వేడుకొనుచున్నాము "

ఆర్యసమాజము హిందీలో ప్రారంభమైనది. నేటికినీ విశేషముగా హిందీలోనే ప్రచారము కావింపబడుచున్నది. అందుచేత హిందీజనులచే నిండిన ఆర్యసమాజము భారతదేశమును ఆర్యత్వములోనే కాక హిందీత్వములో కూడ ముంచివేయు ఆవేశము కలిగియుండుట సహజమే. ఆర్యులైనంతమాత్రాన ఆంధ్రాదులు తమమాతృభాషలనువదలుకొనజాలరు. హిందీవాదులు జంగీస్‌ఖానులైనను, తైమూర్‌లంగులైనను తుదకు హిట్లరులైనను అంధ్రమహారాష్ట్ర కర్ణాటకులు వారికి తలయొగ్గరు. తమభాషాగౌరవమునుతగ్గించుకొనరు. ఎంతెంత వారిపై యొత్తిడికలుగునో వారు మరింతగట్టిగా తమ భాషాసంస్కృతిని కాపాడుకొనగలరని ఘంటాఘోషముగా చెప్పగలము. ఆర్యసమాజమువారి ప్రకటనలో భాషాపక్షపాతము చూపింపబడినది వారు దానిసవరణచేయవలెను. వారు చేయనిచో యకపోసి ఆంధ్రులుమాత్రము జనాభావారి ప్రశ్నలకు తమ మాతృభాష ఆంధ్రము లేక తెలుగు (తెలంగీకాదు!) అని వ్రాయించగలరు. ఆంధ్రులు ఇతరభాషల నేరిగినచో ఆ మాట అడిగినచో తమకేభాషలువచ్చునో వాటినివ్రాయించగలరు. హిందీవచ్చినచో హిందీ అని వ్రాయించవచ్చును. భాషలు తెలియకున్న వ్రాయించవలసిన పనిలేదు. ఆర్యులందరును హిందీవారుకారు. వారి శుభచింతకాదులందరుకూడా హిందీవారుకారు. కావున ఆర్యుల కోరిక తప్పుడు కోరిక. ఇది భాషాసమస్య.

హిందువులలో కొందరిని అడవిజాతిక్రింద కట్టివేసినారు, కొందరిని దొంగజాతిక్రింద శాసించినారు. ఈరెండును తుడిచివేయుదగినవి. కులాలవారు తమకులాలపై పట్టింపులను తగ్గించుకొనవలెను. కులాభిమానముండువారు తమ కులాలపేరులు వ్రాయించుకొనవచ్చును. లేనివారు తమ మతము హిందూమతము అనిమాత్రమువ్రాసి తాము కులాలు పాటించువారు కారని తెలిపి ఆభాగములో వ్రాయించకపోవచ్చును. జనాభావారు "కులముచూపించనివారు"అని ఒకఅంశమును ఏర్పాటుచేసినారో లేదో, ఏర్పాటుచేయకున్న వెంటనే చేయవలసివచ్చును. లక్షలుకాకున్న వేలకొలది విద్యావంతులైన హిందువులు కులములను తెలుపుకొని సమాజబలహీనతకు తోడ్పడనొల్లరు. అట్టివారిని ఒక వర్గములో చేర్చవలసియుండును.

జనాభా శాఖలలో అధికారులు ప్రజలయెడను గౌరవార్థముగా పనిచేయు విద్యావంతుల యెడను సంపూర్ణ గౌరవ మర్యాదలతో వర్తించుకొనవలెనని ఆజ్ఞలిచ్చి ఆయాజ్ఞలను ప్రజాసముదాయానికిని తెలియునట్లు తహసీళ్ళ ద్వారా గ్రామాలకు ప్రభుత్వమువారు తెలియజేయవలసియుండును.

పరల వినోబాభావేగారి సత్యాగ్రహము

కాంగ్రెసుపక్షమున శ్రీ మహాత్మాగాంధిగారి నాయకత్వమున ప్రారంభింపబడిన సత్యాగ్రహంలో మొదటిసత్యాగ్రహియై శిక్షననుభవించి విడుదలయైన ఆచార్య వినోబభావుగారు మరల జనవరి౭వ తేది ఉదయం సేవాగ్రామంలో ఒకసభలో యుద్ధప్రతికూల ఉపన్యాంచేసి సత్యాగ్రహంచేసినారు. గాంధిగారును. వారిపత్నియు, మహాదేవదేశాయి, కృపలానిగారలును సభకువచ్చిరి. ఉపన్యాసానికిముందు గాంధిమహాత్ముడు వినోబాగారిని ఆశీర్వదించిరి. భావుగారిని అరస్టుచేయలేదు.

ఔరంగాబాదు సామ్యవాదులు?

మున్ననూరులో దిగ్బంధనం

విచారణచేయరు

ఔరంగాబాదులో కమ్యూనిస్టులనుభయంకరసిద్ధాంతవాదులున్నారని పోలీసువారు పరిశోధించినారని, కొన్నిదినాలక్రిందటవినవచ్చెను. ఇప్పుడువారు కమ్యూనిస్టులుకాదనియు, సోషలిస్టులు అనగా సామ్యవాదులనియు తెలియవచ్చెడి. అందులోముఖ్యులైనవారి నైదుగురిని పోలీసువారు పట్టుకున్నారు, వారిపేరులేమన:

౧. గోవిందదాసుగారు ౨. పాటకుగారు ౩. హబీబుద్దీన్‌గారు ౪. వైశంపాయన్ గారు ౫. వాఘ్మారేగారు.

వీరిని అరెస్టుచేసి హైద్రాబాదునగరమునకు తీసుకొనిపోయిరి. అచ్చట జిల్లాపోలీసుకచ్చేరిలో వారినిబంధించియుంచిరి. ఇప్పుడువారిని మున్ననూరుపంపినారని తెలియుచెచ్చుచున్నది.

కాంగ్రెసుసత్యాగ్రహ విశేషములు

గాంధీమహాత్ముని అరెస్టు తర్వాతగతి

గాంధిమహాత్ముడు ఒకవేళ అరెస్టుఅయినచో కాంగ్రెసు సత్యాగ్రహోద్యమమును నడిపించేది ఎవరనువిషయంలో మహాత్ముడప్పుడే నిర్ణయించి ఆజ్ఞలుచేసినాడు. ఆప్పుడు ఏరాష్ట్రమందు ఆరాష్ట్రకాంగ్రెసు సంఘపు అధ్యక్షుడు సత్యాగ్రహోద్యమమును నడిపించుటకు అధికారమీయబడినాడు. కాని మహాత్ముడు నిర్ణయించిన నిబంధనలకులోబడి, ఏమాత్రము వాటినతిక్రమించక నడుపవలెనని కఠినములైన ఆజ్ఞలుపంపబడినవి. అవసరమైనచో ఆయారాష్ట్ర కాంగ్రెసుసంఘములను రద్దుచేయుటకుకూడ గాంధిమహాత్ముడు అధికారమిచ్చినాడు.

గూడూరు జాయంటుమేజిస్ట్రేటుగారి క్రొత్తరకంతీర్పు

ఇంతవరకు సాగుచున్నకాంగ్రెసు సత్యాగ్రహమునెడ ఒక్కొక్కరాష్ట్రములో ప్రభుత్వాధికారులు ఒక్కొక్కవిధాన మవలంబించుచున్నారు, మదరాసు, పంజాబు, సంయుక్తరాష్ట్రములో భారతదేశ రక్షణనియమాల ప్రకారము అరెస్టులు, విచారణలు, శిక్షలు సాగుచునేయున్నవి. బొంబాయినగరంలో విచారణలులేకుండ జైళ్లలో నుంచుట ఎక్కువగా జరుగుచున్నది. మధ్యరాష్ట్రంలో ఎవరిని అరెస్టుచేయవలెను, ఎవరినికూడదు అని ముందుగావిమర్శించి చేయుచున్నట్టున్నది. సరిహద్దురాష్ట్రంలోను, బెంగాలురాష్ట్రంలోను కాంగ్రెసుసత్యాగ్రహులు అరెస్టుచేయబడుచుండుటలేదు. ఇది విచిత్రముగానున్నదని శ్రీప్రెస్సుజర్నలుయొక్క జనవరి ౧౧వ తేదినాటి సంచికలో చూపినారు.

ఇది ఇట్లుయుండ, మదరాసురాష్ట్రంలో సుళ్లురుపేటలో జనవరి ౨వ తేదిన, కోటలో ౭వ తేదిన సత్యాగ్రహంచేసి అరెస్టయిన యాగంటి రామలింగం, ఏనుగ వెంకటనరసారెడ్డిగారలను విచారణచేసిన గూడూరు సబ్‌కలెక్టరు గళ్లెటీఅనువారు వారలిద్దరు నేరము చేయలేదని నిర్ణయించుచు చెప్పినతీర్పు వివరములు విచిత్రముగానున్నవి. భారతదేశ రక్షణనియమాలప్రకారము యుద్ధవ్యతిరేకపు కేకలువేయుటమాత్రమే నేరముకాదని వారుతీర్పుచేసినారు. నేరస్థుడు యాగంటి రామలింగం చెప్పినదానిలో రెండుఅంశాలున్నవి. ఒకటి బ్రిటిషువారికి యుద్ధానికిగాను మనుష్యులనుగాని, ధనమునుగాని ఇచ్చితోడ్పడుట పొరపాటు అనునదిఒకటి. ఈఅంశము ఒక అభిప్రాయముమాత్రమే. ఇతరులఅభిప్రాయములు ఇట్లేయుండకపోవచ్చును. కాని అతనికి అభిప్రాయమును వెలిబుచ్చే హక్కున్నది. ఇంతకును నేరస్థుడు స్పష్టముగాప్రజలను బ్రిటిషువారికి యుద్ధంలో సహాయంచేయవద్దని చెప్పినట్లు సాక్ష్యము చూపబడలేదు, ఇక రెండవఅంశమేమనగా యుద్ధాన్ని అహింసతోనే ఎదుర్కొనవలెననునది. కాని ఇది ఒకఅభిప్రాయముమాత్రమే. ఇదే నేరమైనట్లయితే, ఈ అభిప్రాయ ప్రకటనవల్లనే యుద్ధప్రయత్నాలకు ఆటంకాలు కలిగేమాటైతే, ఆ అభిప్రాయాన్ని మొట్టమొదట అందరికి తెలియునట్లు బహిరంగంగాచెప్పినట్టి మూలపురుషునే అరెస్టుచేసియుందురు అయన పత్రికలకు చెప్పిన ప్రతిమాటయు భారతదేశమంతటను ప్రతపత్రికలోను, ప్రతిబజారులోను వెల్లడియగుచునేయున్నది. కాని ఆయనను అరెస్టుచేయుటగాని, ఆయనచెప్పేమాట వ్యాపించకుండ చేయుటగాని ఇంతవరకు జరిగినట్లుకానరాదు. అహింసను క్రీస్తు ఎంతబోధించినను, గాంధిమహాత్ముడు ఎంతబోధించినను జీవితమందు దానిని అవలంబించు మానవులు కోట్లలో ఒక్కరుమాత్రమే ఉందురు, నేరస్థుడు తనకు శాసనోల్లంఘనము చేయవలెనను ఆజ్ఞలు పైనుండివచ్చినవనినాడు. అమాటేనిజమైతే నిజంగా నేరంచేయుచున్నవారల మూకనువిచారించి శిక్షించవలసిన విధితనకున్నదని గళెటీగారుచెప్పిరి

కాని ఈ నేరస్థుల మూకలో ఎవరెవరున్నారో వారిపేర్లమున్నగు వివరాలను తెలపేపత్రాలు పోలీసువారలకు చిక్కలేదు. నేరస్థుని నమ్మదగునో అతడు ఈ నేరపు కుట్రలమూలపురుషుడు గాంధిగారనియు, ఇక్కడరాష్ట్రంలో రాష్ట్రీయ కాంగ్రెసుసంఘమనియు చెప్పినాడు. కాని ప్రభుత్వమువారి ఆజ్ఞలేనిది తాను ఈకుట్రను గురించి విచారణచేయజాలనని గళెటీగారుచెప్పిరి. ఆజ్ఞయేవచ్చెనో తానుసంతోషముతో దేశభక్తియనే పేరుతో ఊరేగుచున్న పబ్లిక్‌పీడకు మూలకారకులగువారికి తగినశిక్ష నీయగలుగుదునని వారుచెప్పిరి. తుదకు నేరస్థుని వదలివేసిరి.

వెంకటనరసారెడ్డిగారి విచారణలో అడ్డుసవాళ్లయందు మీరుసత్యాగ్రహ ప్రమాణపత్రము లో చేవ్రాలుచేసినవారేకాని అప్రకారంనడచుకున్నారా? మీరు గాంధిమహాత్ముని మోసగించుచున్నారు. అట్టివారిని నూటికి ౭౫మందిని నేను వేరుపరచి చూపిస్తాను. నీవు పేదసాదలకేమి సహాయముచేసినావు? నీవు ఓట్లకొరకు ఈసత్యాగ్రహముచేయుడం? నీవు పేదలను పిల్చిసంపాదించావు? నీవేమినిర్మాణకార్యక్రమం చేశావు? ఇట్టివారేసత్యాగ్రహులు? అనిప్రశ్నించినారు. ఏప్రశ్నలకుజవాబివ్వరాదని ఆజ్ఞ అనిమాత్రం రెడ్డిగారుజవాబిచ్చిరి. తుదకు సబ్ కలెక్టరుగారు ఇట్టిదొంగసత్యాగ్రహుల వ్యతిరేకప్రచారంవల్ల యుద్ధప్రయత్నాలకెట్టినష్టము వాటిల్లదనుచు వారలిరువురిని వదలివేసిరి.

జమియతులులేమా కార్యసంఘ సభ

—

సత్యాగ్రహ విధానమునకు ఆమోదము

—

ఢిల్లీ, జనవరి ౬.

నేడు ఢిల్లీలో జమియతులులేమా కార్యసంఘ సభ జరిగినది. సభకు ౧౦మందిసభ్యులు వచ్చిరి. రాజకీయస్థితినిగురించి ౧౨౨గంటలసేపు చర్చ జరిగినది.

యుద్ధవిషయంలో భారతకాంగ్రెసువారవలంబించుచున్న పద్ధతిని సభవారామోదించిరి. దొరతనము వారవలంబించుచున్న పద్ధతిపట్ల సభవారసమ్మతిని తెలిపిరి. జమియతులులేమాసభ్యులందరు పూర్తి అహింసానిరతులుగా నుండవలెననియు తీర్మానము చేయబడినది.

ఇంతవరకు సత్యాగ్రహుల లెక్క

—

అలహాబాదు, జనవరి౬:—

కాంగ్రెసు కార్యదర్శి ఆచార్య కృపలానిగారిట్లు ప్రకటనగావించినారు:—

భారతకాంగ్రెసు కార్యాలయము గాంధిమహాత్ముడు నివసించు సేవాగ్రామంలో యీనెల రావతేదితరువాత యేర్పరచబడును. అలహాబాదులో ఆనందభవనంలో కాంగ్రెసు ప్రధాన కార్యాలయంలో పనిచేస్తున్నవారు ఈనెల౨వతేది సాయంకాలం అలహాబాదునుంచి సేవాగ్రామం వెళతారు నేనుకూడా సేవాగ్రామంలోనే వుంటాను. జనరలుసెక్రటరీకి చేరవలసిన వుత్తరాలన్నిటిని సేవాగ్రామానికే పంపుచుండవలెను. భారత కాంగ్రెసువారు ప్రకటించిన గ్రంథాలు మొదలైనవాటిని బడయగోరేవారు యిటుపైనికూడా అలహాబాదులో ఆనందభవనంలోని భారతకాంగ్రెసు కార్యాలయం అడ్రసుకే వ్రాస్తూవుండవలెను.

౧౯రెండిసెంబరు ౨౦వతేదివరకు రాష్ట్రీయ శాసనసంఘాల సభ్యులు ౩౯౨మంది. భారతశాసనసభలసభ్యులు ౨౨మంది, కాంగ్రెసుమంత్రులు౨౯మంది. భారత కాంగ్రెసు సంఘ సభ్యులు ౧౩౮మంది, భారతకాంగ్రెసు కార్యసంఘసభ్యులు ౧౧మంది అరెస్టు చేయబడినారు. మొత్తం ౭౨౬మంది సత్యాగ్రహముచేయకుండానే అరెస్టుచేయబడినవారిసంఖ్య, స్త్రీల సంఖ్యయు, సత్యాగ్రహముచేయుటకు గాంధిమహాత్మునిచే ప్రత్యేకముగా అనుమతినిపొంది సత్యాగ్రహము చేసినవారిసంఖ్యయు యీ మొత్తంలో చేర్చబడలేదు.

స్వాతంత్ర్య దిన కర్తవ్యము

గాంధి మహాత్ముని ప్రకటన

వార్ధాగంజి, జనవరి౧౧

ఈసారి స్వాతంత్ర్యదినము జరుపుటనుగురించి మహాత్ముడు ఈక్రింది ప్రకటన గావించినాడు:-

"భారతదేశమునందలి ప్రతి పురుషుడు, ప్రతి స్త్రీ, కాంగ్రెసువాదులుకాని, అన్యులుకాని మన మెంత తీవ్రపోరాటమును జరుపుచున్నామో గ్రహించి, కోట్లకొలది బీదజనులసేవకు రాబోవు స్వాతంత్ర్యదినమున కంకణముకట్టుకొందురుగాక యని ఆశించుచున్నాను. అహింసపైనాధారపడు స్వరాజ్యమనగా కేవలము అధికారపుమార్పుకాదు, చెమటనోడ్చి పనిచేయుచున్నను మాటికికరవైన కోట్లకొలదిప్రజలు నేటి ఘోరమైన ఆర్థికదాస్యమునుండి విముక్తియగుట యని యర్థము. అస్తిగల కొద్దిమంది కోట్లప్రజలను అన్నసములుగానెంచి. తమకున్న సర్వస్వము వారిసేవయందు వినియోగించినచో యిది సాధ్యముకాగలదు. కావున స్వాతంత్ర్యదినమునాడు అందరము సోదరులమను ప్రకటనఅవసరము మనహృదయమునుండి కొందరు అస్పృశ్యులనుభావము పారద్రోలవలెను. మద్యపానమును మానవలెను. స్వయముగా వడకిన ఖద్దరును, గ్రామపరిశ్రమలను దేశములో వ్యాపింపజేయవలెను.

సత్యాగ్రహానికి సెలవు

ఆనాడు సత్యాగ్రహం జరుగరాదు. ఎందుకనగా ఆనాడు మనసభలకు, ఊరేగింపులకు ప్రభాతఫేరీలకు నిరోధముండునట్లు మనముచేసికొనరాదు. ఉదయమున ప్రభాత్ పేరీలు, తరువాత పతాకాప్రతిష్ఠలు, పతాకావందనోత్సవములు జరుగవచ్చును. ఊరేగింపులైనతరువాత సభలుచేసి స్వాతంత్ర్యప్రతిజ్ఞను ప్రజలకువివరించి చెప్పవలెను. సభాధ్యక్షుడు స్వాతంత్ర్య ప్రతిజ్ఞయందలి ప్రతిజ్ఞాంశను వివరించిచెప్పవలెను. సభాసదులు దానిని ఆమోదింపవలెను. ఇదివరకే నియమములు విధింపబడియున్న స్థలములలో, నట్టినియమములను శిరసావహింపవలెను. ప్రభుత్వమువారి నిషేధమును బుద్ధిపూర్వకముగా మనము శిరసా వహింపవలెనే సత్యాగ్రహముచేయుటకు మనకుఅర్హతబలము కలుగును."

ప్రమాణపత్రము.

స్వాతంత్ర్యదినమునాడు నెగకొనవలసిన ప్రమాణపత్రములో మేము ప్రతిజ్ఞ గావించుచు, పూర్ణస్వాతంత్ర్యము లభించువరకు కౌర్జన్యరహితముగా పోరాడుటకు కంకణముకట్టుచున్నాము." అను అంశముతోపాటు ఈసారిఒకక్రొత్త షేరి చేర్చబడినది. అదిఇట్లున్నది:—

వ్యక్తిశాసనోల్లంఘన నిదివరకే ప్రారంభమైయుండుటచేతను, చాలమంది కాంగ్రెసువాదులు భారతదేశమందంతట యిదివరకే ఖైదు చేయబడియుండుటచేతను, ప్రతిభారతీయుడు నిర్మాణకార్యక్రమమును ద్విగుణీకృతోత్సాహముతో కొనసాగించుట విధ్యుక్తమగుచున్నది. నిర్మాణకార్యక్రమము పూర్తిగాజరుగనిది వ్యక్తిశాసనోల్లంఘనముగాని, సమిష్టిశాసనోల్లంఘనముగాని స్వరాజ్యప్రాప్తికి సాధనముకాజాలదు. నిర్మాణకార్యక్రమమనగా, నూలువడుకుట, ఖద్దరువ్యాపింపజేయుట గ్రామపరిశ్రమలను వ్యాపింపజేయుటయు యియున్నది. అహింస బాగుగావ్యాపించినచో మతసఖ్యముకలుగుననియు అస్పృశ్యతయు పూర్ణముగాతొలగుననియు మేముగ్రహించుచున్నాము.

పంజాబు ప్రధానికుమారుడు ఇటాలీయ ఖైదీఅగుట

ఆఫ్రికాలో కొసాలా యుద్ధరంగంలో పంజాబుప్రధాని కుమారుని ఇటాలీయులు పట్టుకొన్న సంగతి ధృవపడినది. ఆయనగస్తీలోనుండగా ఏమరుపాటున పట్టుకొన్నారు. మరునాడు చిక్కిన ఒక్కఇటాలీయఖైదీద్వారా ఆవార్త తెలసినది. ఇపుడాయన ఎక్కడఉన్నాడో తెలియదు కాని క్షేమంగానే ఉన్నాడట.

లోకమాన్య తిలకుగారి కుమారుని నిరాహారదీక్ష

లోకమాన్య బాలగంగాధరతిలకుగారి కుమారులగు ఆర్-బి. తిలకుగారు జనవరి ౩వతేదిన, తిలకుస్మారకనిధుల ట్రస్టీలకిచ్చిన నోటీసులో అనిఘలను, ఆనోటీసుఅందిన ఒకవారములోగా కాంగ్రెసుమహాసభ స్వాధీన మొనర్పవలయుననియు అట్లు అప్పగించనిచో నిరాహారదీక్ష సవలంబింతుననియు తెలిపియుండిరి. అదిసముగా జరుగనందువలన నాడు జనవరి౧౦వతేదిన స్వగృహమగు పూనాయందు తండ్రిగారి శిలావిగ్రహమెదుట దీక్షనుప్రారంభించిరి. వీరియిల్లు తిలకుగారి స్మారకనిధుల ట్రస్టీవారిచే నడుపబడుచున్న కేసరి మహారాటాపత్రికల కార్యాలయానికి ఎదుట నున్నది.

భారతదేశస్వాతంత్ర్యము యెడ బ్రిటిషుస్త్రీల సానుభూతి

"మనము ప్రజాస్వామికవ్యవస్థకై పోరాడుచున్నాముఅను మాటయొక్క సత్యమును మాపుటకు భారతదేశము వరిపడిరాయివంటిది. కాబట్టి స్వాతంత్ర్యముకావలెనని భారతదేశము కోరుచున్న కోరికను అంగీకరించుట బ్రిటనుయొక్క విధి"అని వీరాబ్రిటన్ అనుకన్య లండననగరంలో కాక్స్టన్ హాలులో జనవరి ౧౦వతేదినాడు మధ్యాహ్నముతర్వాత జరిగిన బ్రిటిషు స్త్రీలయొక్కయు, భారతీయ స్త్రీలయొక్కయు సభలో తన రాజ్యపాలన వ్యవస్థను తనయిష్టముప్రకారము నిర్ణయించుకొన నీయవలసినదని భారతదేశీయులు కోరుచున్న కోరికను బలపరచుచు ఉపన్యసించుచున్నపుడు చెప్పెను. భారతదేశంలో రాజకీయఖైదీలను విడుదలచేయవలెననికూడ ఆమెకోరెను. లండనులో బారిస్టరువృత్తిలోనున్న బాట్లివాలాసతి భారతదేశము తనస్వాతంత్ర్యముకొరకై పోరాడుటకు కృతనిశ్చయమైయున్నదనియు, ఆస్వాతంత్ర్యము లభించునంతవరకు నిదురపోదనియు ఉపన్యసించెను.

పంజాబురాష్ట్రంలో ఉర్దునిర్బంధము

హిందీసాహిత్యసమ్మేళనము వారి ఆగ్రహము

పంజాబురాష్ట్రహిందీసాహిత్య సమ్మేళనము లాహోరునగరంలో జనవరి ౧౫వతేదిన పండిత అమరనాథ్ కాక్ గారి అధ్యక్షతలో సమావేశమైనది. ప్రాథమికవిద్యనుగూర్చిన చిత్తుశాసనమును గురించి ఉపన్యసించినపుడు విద్యాశాఖమంత్రి ప్రాథమికవిద్య ఉర్దూభాషలో నేర్పించబడునని చెప్పినమాట తమకుఆగ్రహకరమైనదనియు, ఇప్పటిపంజాబుమంత్రివర్గము హిందీని గురుముఖి భాషను ఉర్దుతో సమానంగా చూడకపోవుటతప్పనియు తీర్మానములు ఆమోదించబడినవి. మరియు ఈప్రభుత్వవిధానము సెకండరీవిద్యనియమాలను విరుద్ధమనియు, పంజాబురాష్ట్రంలో అల్పసంఖ్యాకులుగానున్న హిందూ, సిక్కులహక్కులకు భంగకరమనియు తీర్మానములు చేయబడెను. ప్రాథమికవిద్యను హిందీగురుముఖిభాషలలోకూడా నేర్పుటకు ఏర్పాటుచేయబడునని వాగ్దానముచేయునంతవరకు అశాసనమునకు ఆమోదమునీయవలదని గవర్నరుగారిని ప్రార్థించుచుఒక తీర్మానముకూడచేయబడినది.

ఆంధ్రసత్యాగ్రహుల జుర్మానాలు

ఇతరరాష్ట్రాలలో జుర్మానాలకంటె హెచ్చు

అలహాబాదు, జనవరి ౭

ఇండియాలో అన్నిరాష్ట్రాలలోను సత్యాగ్రహంచేసినవారికి విధించబడినజుర్మానాల మొత్తం ౭౬౬౨౫ రూపాయలు. ఒక్కఆంధ్రదేశములోవిధించబడిన మొత్తం ౧౨౪౨౦ రూపాయలు. మరేరాష్ట్రములోను యింత హెచ్చు మొత్తంజుర్మానా వేయబడలేదు. అనిభారతకాంగ్రెసుకార్యదర్శి ఆచార్యకృపలానీగారు ప్రకటించినారు.

పండిత ప్యారేలాలుశర్మ స్వర్గస్థుడగుట

పూర్వము సంయుక్తరాష్ట్రవిద్యామంత్రియు, ఇపుడు ఢిల్లీఅసెంబ్లీ సభ్యుడునుఅయిన పండిత ప్యారేలాలుశర్మగారు క్రొత్తఢిల్లీలో జనవరి౧౮వతేదిరాత్రి ౧౨-౧౫ ఘంటలకు దివంగతులైరి. శ్రీశర్మగారికి ఒకసంవత్సరముకఠినశిక్ష సత్యాగ్రహ నేరమునకుగాను విధించబడి మీరటుజైలులో నుంచబడిరి. జనవరి౫వతేదిన వీరుఅనారోగ్యముగానుండుటచే జైలునుండి విడుదలచేయబడిరి. కడుపులోబాధ చికిత్సకై వీరు అచటనుండి క్రొత్తఢిల్లీకివచ్చియుండిరి. బాధస్థితివిషమించి వీరు ౧౮ జనవరినాడు పరలోకగతులైరి. చనిపోవువరకు శ్రీశర్మగారికి ౬౫ఏండ్ల వయస్సుఉండెను.

కత్తితో పొడిచినట్లు బాధ

చురుకుగాపోట్లు పొడిచినట్లువిడే బాధలు, రాత్రులయందుయు మీకు నిద్రపట్టనీయకుండా చేసి పనిచేయుట కశక్తులనుగాచేయును. అవియన్నియు కొంచెము లిటిల్సు ఓరియంటలు బాంరుద్దిన వెంటనేమాయమగును.

తలనొప్పి, వీపులోనొప్పి, బెనిపోటు, పంటినొప్పి, మరియు ఇతరకండరముల నొప్పులు ఈమందుయొక్క గుణము చేతగ్గిపోవును. ఇదిఅసమానమైనది- ఒకసారిఉపయోగించినచో ఎల్లప్పుడు అదే వాడెదరు-

లిటెల్సు

ఓరియంటల్ బామ్

హిజ్‌మాస్టర్సు వాయిస్

HIS MASTER'S VOICE

నూతనముగా యివ్వబడిన రికార్డులు

మ. ఘ. వ. నిజాంప్రభువరేణ్యులచే రచింపబడిన మృదుమధుర కవిత్వము భారతదేశమునందంతటను మారుమోగుచున్నది. హైదరాబాదు రాష్ట్ర విఖ్యాతగాయక శిఖామణియగు యం. ఎ. రవుఫ్‌గారి గానముకూడ ప్రతిధ్వనించుచున్నది. దక్కన్‌సుల్తాన్ యొక్క అద్వితీయమైన పాటను యం.ఎ, రవుఫ్‌వంటిఘనుడు పాడగాగల్గుఆనందమునకు మేరఎక్కడిది. తాముగూడ గానామృతమునుగ్రోలదలచినచో "హిజ్‌మాస్టర్సువాయిస్" వారినూతనమైన రికార్డును కొనండి. దీనివెనుక హిందీలో మనోహరమైన పాట పాడబడియున్నది.

no. 25688 { హైదవఘోయింతెయాజ్ మెరి / మహరాజ్ కేరతియాం ధూం ఎ ధీ

యీ రికార్డులు హిజ్‌మాస్టర్సువాయిస్ వారి ప్రతి ఏజంటువద్ద దొరుకును.

ప్రాథమికస్వత్వములు

కర్త: సురవరం ప్రతాపరెడ్డి బి. ఏ. బి. ఎల్. తగ్గింపుధర

ఇదివరలో రెండువారాలలోనే పై గ్రంథప్రతులు ౧౦౦౦ అమ్మకమయ్యెను.

అప్పుడు ౫ అణాలకొక ప్రతి అమ్మినాము.

ఇప్పుడు ప్రతి ఒక్కంటికి 3 అణాలు మాత్రమే వి. పి.గా 3పుస్తకాలకు తక్కువ పంపబడవు. ఒక్కటి కోరువారు టపావ్యయములతో ౪ అణాల టపాయిూ టపాటికెట్లు పంపిన గ్రంథంపంపబడును-

గోలకొండ పత్రికాలయం హైద్రాబాదు - దక్కన్

హైద్రాబాదు బజారు ధరలు

తేది ౧౭-౪-౫౦ ఫ.

పల్లా ౧కి ౧౨౦ సేర్లతూకము.

ధరలన్నీ హాలీసి.

బియ్యము	పల్లా ౧కి ధర		
	రూ	అ	పై
కేదిమిసాంబర్లు	౨౨	౦	౦
సంబర్లు	౨౨	౦	౦
ఢిల్లీభోగాలు	౨౧	౦	౦
రాంసాగర్లు	బజారులోలేవు		
నానక్రాం	౧౬ ౦ ౦ నుండి		
	౨౧ ౦ ౦ వరకు		
(క్రొత్త పాత భేదాన్ని బట్టి)			
ఆర్కాటి	౨౦	౦	౦
కోనాపణి	౧౫ నుండి ౨౦వరకు		
బుడమలు	౧౪	౮	౦
దేవారి	౧౫	౮	౦
గోధుమలు	౧౪	౦	౦
బన్సీ	౧౮	౦	౦
ఖప్పారీ	౧౪	౦	౦
పోటీయా	౧౬	౦	౦
ఎర్రగోధుమలు	౧౨	౫	౦
జొన్నలు	౯	౪	౭
తెల్లజొన్నలు	౯	౧౨	౦
పచ్చజొన్నలు	౭	౦	౦
మడికట్టుజొన్నలు	౭	౮	౦
సెనగలు	౧౨	౮	౦
కందులు	౮	౦	౦
మినుములు	౮	౮	౦
ఉలవలు	౧౩	౦	౦
సజ్జలు	౭	౮	౦
కుసుమలు	౬	౪	౦
పప్పు			
సెనగపప్పు	౧౫	౮	౦
కంది ,,	౧౬ ౦		౦
పీఠిసెనగ,,	౧౮	౦	౦
ఉలవ ,,	౧౩	౮	౦
మినప ,,	౧౮	౦	౦
పెసర ,,	౧౮	౮	౦
బెల్లము	౧౦ ౦ ౦	౧౧ ౦ ౦	
ఉప్పు	౧౧	౪	౦
ఉల్లిగడ్డ	౯ ౮ ౦	౧౦ వరకు	
తెల్లనరుగు	౧౨ నుండి	౨౧ వరకు	
చక్కెరములు (౪౦ సే)			
జావా ,, ,,	౧౪	౦	౦
బొంబాయి ,, ,,	౧౩	౧౪	౦
మద్రాసు ,, ,,	౧౩	౧౫	౦
నిజామాబాదు,, ,,	౧౩	౧౨	౦
పల్లచక్కెర ,, పల్ల	౧౬	౨	౦
గడ్డచక్కెర,,(౪౦ సే)	౧౬	౧౨	౦
ఎల్లిగడ్డ ౧౨సే	౫	౪	౦
అల్లం ,, ,,	౧	౧౨	౦
మణుము ౧౨ సే			
కొబ్బరినూనె	౪	౮	౦
కుసుమనూనె ,,	౭	౫	౦
నువ్వులనూనె ,,	౭	౧౭	౦
వేరుసెనగనూనె ,,	౬	౧౪	౦
పుంటినూనె ,,			
కిరోసిన్ (గ్యాస్),, డబ్బా ౧కి			
నెయ్యి దినుసుము ౪౦ సే			
బిదరునెయ్యి ,, ,,	౪౨	౦	౦
తెలంగానా ,, ,,	౪౦	౦	౦
వనస్పతి డబ్బా ౧కి	౧౧	౨	౦
బంగారము తులం ౧కి	౫౦	౨	౦
వెండి ౧౦౦ తు	౬౮	౧౨	౦
తు ౧కి	౦	౧౧	౨
పవరు ౧కి కళ్దారు	౨౯	౮	౦
నూరకం			
హాలీకి కల్దారు	౧౫	౧౩	౦
కల్దారుకు హాలీలు	౧౫	౧౧	౦
ఆముదాలు బస్తా	౧౧	౪	౦
వేరుసెనగ	౮	౪	౦
బుడ్డలు పల్లా౧కి	౯	౪	౦
పప్పు పల్లా౧కి	౧౨	౦	౦

గమనిక:—

ధరలు వీలైనంతవరకు సరియైనవిగా తెలుపుచుందుము. అయినను ఏమైన పొరపాట్లుండిన దానికి పత్రిక వారు బాధ్యులు కాజాలరు. ఈ నగరాలలో జిల్లాలలో వ్యాపారపు పేటలలోని గొప్పవర్తకులు తమదుకాణముల ప్రకటనలు మా పత్రికలో వేసికొనినవారి వ్యాపారానికి మంచిప్రచారము కలుగును.

జాబులు

శ్రీ కన్యకాపరమేశ్వరి ఫండు

ఇదివరకు గోలకొండపత్రిక (సంపుటం ౧౪ సంచిక౮౭ విక్రమ నామ ఆశ్వీజశు౧౨)నాటి పత్రికలో శ్రీకన్యకాపరమేశ్వరి ఫండువిషయము వ్రాయగా శ్రీయుత మిరియాలరామలింగము కార్యధర్శులుగారు నాతో అట్టిపత్రిక తెచ్చియిచ్చిన ఎడల జవాబుయివ్వగలనని తెల్పియుండిరి. వారు పత్రిక చందాదారులు గానుండియు, ఆనాటిపత్రిక అంద లేదని తెల్పిరి. అట్టిపత్రికను ఒక ఆణా ఖర్చుపెట్టి శ్రీవారిసన్నిధిలోకి పంపినాను. కాని యిదివరకు ఏలాటిజవాబువ్రాయసందున, పత్రికలనుకొని అందులో జవాబువచ్చునేమోయని చూచిచూచి కన్నులు లొట్టలు కొవచ్చుచున్నవి. దయచేసి యిక నైనజవాబు ఇచ్చి తృప్తిపరచగలరని సవినయముగా ప్రార్థించుచున్నాను.

ఇట్లు

కె, యాదయ్య.

హైద్రాబాద నాయి బ్రాహ్మణ సోదరులకు విజ్ఞప్తి!

వేరువేరు ప్రాంతములలో మనతెగ వేర్వేరు పేర్లచే పిలువబడుచుండుటవలన మనలో ఒండొరులకు సంబంధములేకున్నది. దీనిని నివారించుటకుగాను స్వజాతీయసోదరులెల్లరు ఏప్రాంతమునకుచెందిన వారైనను, హిందూ దేశ మంతయు (నాయిబ్రాహ్మణ, నాయి, వహాలి, నాయంద మంగళి, కెళవరి) యీమొదలగుపేర్లుగల మనతెగలవారందరును యీజరుగబోవు జనాభా లెక్కలందును తదితర కాగితములందును నిస్సందేహముగా నాయీబ్రాహ్మణు అని వ్రాయించుదురని మేము పట్టుదలతో కోరుచున్నాము.

ఇండియా వైస్రాయి మరియు గవర్నర్ జనరల్ గారి ఫుత్తరువుమేరకు అన్ని రాష్ట్రములలోను అన్నిసంస్థానములలోగల ప్రభుత్వ ఫుత్తరువులు పొందియున్నాము.

మహోన్నతచెందిన నిజాముకాజ్య జనాభా లెక్క (మర్దుమ్షుమారి) కమీష్నరుగారగు మజహరుహుసేన్ సాహెబుగారు "గణికునితో ఒకవ్యక్తి తనజాతియేదిచెప్పునో అదియేవ్రాయుబడును. తనతోజనులు తమజాతియేమనిచెప్పుదురో యదియేవ్రాసుకొనవలయునని జనాభలెక్క ఉద్యోగు లాజ్ఞాపింపబడుదురు." అని వ్రాసినారు.

గాన స్వజాతీయ సోదరులెల్లరును తమజాతిపేరును "నాయిబ్రాహ్మణులని" చేర్పింమటయే గాక తమచుట్టుప్రక్కలగల గ్రామములవారిని కూడ చేర్పింతురని కోరుచున్నాము.

సందేహనివారణము

గతగోలకొండపత్రిక (౯-౧౧-౪౧) నందు

మనుస్మృతిలోని త్రీణివర్షాణ్యుదీక్షేత...యను శ్లోకమున "కాలాదేతస్మాత్" అను వాక్యమునకు పదవిభాగముచెప్పి ప్రశ్నించిరి. ఆ సంపూర్ణశ్లోకమంతా "త్రీణివర్షాణ్యుదీక్షేత కుమారీ ఋతుమతీసతి। ఊర్ధ్వంతు కాలాదేతస్మాద్విందేత సదృశంపతిం" అనియున్నది.

మను ౯. ౯౦.

దీని పదవిభాగము:—త్రీణి, వర్షాణి, ఉదీక్షేత, కుమారీ, ఋతుమతీ, సతీ, ఊర్ధ్వం, తు, కాలాత్, ఏతస్మాత్, విందేత, సదృశం, పతిమ్.

అన్వయము= కుమారీఋతుమతీసతీత్రీణివర్షాణిఉదీక్షేత, ఏతస్మాత్, కాలాత్, ఊర్ధ్వంతు, సదృశం, పతింవిందేత॥

అన్వయార్థము= కుమారీ= కన్య, ఋతుమతీ= పుష్పవతి, సతీ= అయి, త్రీణి= మూడు, వర్షాణి= వర్షములు, ఉదీక్షేత= కనిపెట్టుక యుండవలయును. ఏతస్మాత్= ఈ, కాలాత్ కాలమునకు, ఊర్ధ్వంతు= ఆతరువాత పైనఅయినట్లయితే, [స్వయముగా] సదృశం= సదృశుడైన, పతిం= భర్తను, విందేత= పొందవలయును.

సందేహనివారణము:—కాలాదేతస్మాత్ అనునది సమస్తపదముకాదు. కాలాత్ ఏతస్మాత్ అను రెండును పంచమ్యేకవచనాంతములు.

వాటికిహల్ సంధిజరిగినదిగనుక శ్లోకములో "కాలాదేతస్మాత్" యనివ్రాయబడినది.

ఇట్లు

బండి వెంకటరంగారెడ్డి

ఉపమంత్రి,ఆర్యసమాజం

ఖమ్మంమెట్టు

సంఘసంస్కారుల సభ

బాలవితంతులకు వివాహముచేయుట యుక్తమని అభిప్రాయములో వెలిబుచ్చుటకు సికింద్రాబాదుపౌరులు ఒకగొప్పసభ జంక్షీనుహాలులో వాసుదేవమొదలియారుగారి అధ్యక్షతలో గత శనివారము ౧౧౦౦ నాల్కింపట జరిగెను.

అందు పలువురు సనాతనుల దురాచారములను పుచ్చిపోయినపూర్వాచారములను తీవ్రముగా ఖండించిరి. హిందూధర్మశాస్త్రి లెప్పటికి కాలానుగుణ్యముగా సంఘ సంస్కారమునే ప్రచారము చేసినట్టివని పలువురు నిరూపించిరి. సనాతనులు కొందరిటీవల బాల్యవివాహనిషేధమును ప్రతిఘటించుటను తీవ్రముగా ఖండించిరి. ఇకముందు సాంఘీకసంస్కారమును బాగా ప్రచారము చేయుటకొక సమితిని ఏర్పాటుచేసిరి. దానికి వాసుదేవ మొదలియారుగారు అధ్యక్షులుగను బాజీ కిషన్రావుగారు కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి.

భారతదేశపు వాయవ్య సరిహద్దు ప్రాంతము ప్రభుత్వాధికారి హత్య

సరిహద్దుప్రాంతీయ ప్రభుత్వ సిబ్బందిలోని ఆఫీసరును కొందరు దుండగులు హత్యచేసినారు. దేరా ఇస్మాయిల్ ఖాను వద్ద వీరు దుండగుల చేతిలో హతులైనారు. దుండగులు తుపాకీలతో కాల్చి వీరిని చంపినారు.

జనవరి౧౬వ తేదీన వీరు తమ ఉద్యోగధర్మమును నెరవేర్చుచుండ జర్గారీతియు గోమ్మసూద వీరిని ఒకముస్లిం ఓనరుడీయనను మరియిద్దరిని పరకొందురు కొండజాతీయులు అపహరించుకొనివెళ్ళినారు. వీరిది పెషావరునివాసస్థలము. తక్కినవారలవిషయము యింతవరకేమియు తెలియలేదు.

బుద్ధిమంతులగు తల్లులు యెల్లప్పుడు తమ పిల్లల శరీరారోగ్యము కోరుదురు

★

పిల్లలు సాధారణముగా అజీర్ణవ్యాధిచే గురియగుచుండెదరు. కాన ప్రతిసమయమందును వారల జీర్ణకోశమును సరియగు స్థితియుందుంచవలెను.

ఇన్ఫాన్టోల్ శ్రేష్ఠమగు రసాయనపద్ధతులమీద సిద్ధముచేయబడిన నమ్మకమైన ద్రావకము. దీనినివాడుటచే పిల్లలజీర్ణకోశముమరియు ఆరోగ్యము చాలమంచిగాయుండును.

ఇన్ఫాన్టోల్ను జ్ఞాపకముంచుకొనుడు

khan &sons ప్రతి స్థలమందు దొరుకును. సీసా 1కి ధర 15 అణాలు.

స్త్రీల రహస్య వ్యాధి, కుసుమ

స్త్రీలమర్మావయము అనారోగ్యస్థితియందుండుటచే, తెలుపుగాగాని, పసురంగుగాగాని స్రావము కలుగుచుండును.

కుసుమవ్యాధి రక్తమును, బలమును క్షీణింపజేసి. అనేకరకముల వ్యాధులకుదారితీసి, జీవితము దుఃఖమయముగాజేయును.

పక్ ప్రైయూ

(పై ఉపయోగమునకు)

ఒక సులభమైనచికిత్స, కాని చాలాత్వరలో గుణమిచ్చి, స్రావములనాపి వివాహితజీవితములను సౌఖ్యవంతముగా గడపుటకు వీలుకల్గును.

ఒక బుడ్డి చాలును

ఒకసీసా వెల రు 2-8-0 వి. పి. చార్జి 0-8-0 ప్రత్యేకము

వివరింపబడిన ధరల ప్రకారము మాఅమ్మకపు ఏజంట్లవద్ద దొరకును.

డి. జె. ఫాఖ్ అండుకో,

సికింద్రాబాదు—హైదారాబాదు (దక్కన్)

ఉచితము! శరీర ఆరోగ్యమునకు, అవయవములకు సంబంధించిన మా 40 పెజీల బొమ్మల క్యాటలాగుకొఱకు యీక్రిందివారికి వ్రాసిన, యింగ్లీషులోనైనను, లేక తెలుగుభాషలోనైనను పంపబడును.

చైనీస్ మెడికల్ స్టోర్ (స్థాపితము 1930)

28 ఎపోలోస్ట్రీట్, ఫోర్టు, బొంబాయి

బ్రాంచీలు:— అహమ్మదాబాదు, ఢిల్లీ- కలకత్తా

నీవు శ్రద్ధవహించి కష్టపడకున్న పట్టభద్రుడవు కాజాలవు

జబ్బుగా నున్నప్పుడు, తేర్గడ కాలమునందు, ఎల్లప్పుడు అలసట చెందిన, మనస్సాంతి లేక పోయిన

హార్లిక్స్ సేవించుడు

మిమ్ములను "ఉదయాది బలహీనత" నుండి రక్షించును. మీరు సుఖనిద్ర చెందెదరు, ఉత్సాహముతో లేచెదరు, కోల్పోయిన చైతన్యమును త్వరలో సంపాదింతురు

డిప్రెస్డు క్లాసువారి ఎన్నికలు

౨౫ లక్షలను ౨౫ మంది ఉద్ధరింపనున్నారు

(ఒక హరిజన విలేఖరి),

సికింద్రాబాదు, ౧౫-౧-౪౧.

౨౧-౧-౧౯౪౧ వ తాదు సాయంత్రము ౬-౩౦ గంటలకు ఆదిహిందు భవనము, హైద్రాబాదు దక్కన్‌లో "ది, హైద్రాబాదు స్టేటు డిప్రెస్డు క్లాసుసు అసోసియేషన్"యొక్క "జనరల్ బాడి మీటింగు" శ్రీయుత బి. యస్. వెంకటరావు అధ్యక్షతన జరిగినది.

కుసుమ ధర్మన్న గారు ప్రారంభమునందు పాటపద్యములందు తాదిగువభావములను తెలిపిచ్చిరి. "భగవంతా నీరాజ్యములో పెద్దచేపలుచిన్న చేపలను మ్రింగుచున్నవి, ధనవంతులు బీదలను పీడించుచున్నారు. విద్యావంతులు విద్యాహీనులను తిరస్కరించుచున్నారు మరియు ఇది నీపాలనలోజరిగించుటకు నీస్వార్థమునకా? లేక నిన్ను పొగడుటకా? ఒకవేళ ఇదికర్మయనిఅనదవే హో అట్లయితే పైజాతులవారికికర్మలేదా? ఇది మాకు తెలుపుటకై మీకు ౬ మాసముల గడువొసంగుచున్నామని దేవునికి నోటీసునిచ్చిరి.

తరువాత జనరల్ సెక్రటరీగారగు శ్రీయుత బాకిటు సుబ్బయ్యగారు మే నెలనుండి డిసంబర్ ౧౯౪౦వరకు అసోసియేషన్ యేమిన్ని పనిచేయ లేదని నోటితో చెప్పుటకు మారు, రిపోర్టుమాదిరిగా వ్రాసిచదువుచున్నానినుడివిరి. ఇకముందునకు ఒకగొప్పకార్యమును చేయనున్నామనియు మరియు అది "రాబోవు "కాన్ఫరెన్సు" అని తెలిపిరి, ఆ కాన్ఫరెన్సుకారణమునసే ఈ "జనరల్ బాడి" పిలువబడినదనిరి. అతని ఉపన్యాసధోరణిలో మనఅసోసియేషన్ యందు ౩,౩౦౦ మెంబర్లుకలరు కావున ౨౫లక్షలు గల మన సంఘము "లీడ్" చేయవచ్చుననిరి.

రిపోర్టు చదువుచున్న సమయములో శ్రీయుత లక్ష్మీనారాయణగారు లేచి ప్రశ్నించినదేమన రెయేంసివిషయమై అసోసియేషన్ పనిచేయలేదు! మీరు మెంబరుకారు మరియు మాట్లాడుటకు వీలులేదని జనరల్ సెక్రటరీ గారనిరి. మెంబర్ నాన్ మెంబర్ విషయములోకూడా మాట్లాడదలంచినానని లక్ష్మీనారాయణగారనిరి. కాని వారప్పుడు మాట్లాడవలదని అపుకలచేయబడిరి. ఇంతలో అధ్యక్షులవారు జనరల్ సెక్రటరీగారిని మందలించి తెలిపినదేమన లక్ష్మీనారాయణగారు మన అసోసియేషన్ మెంబరు మాత్రమే కాక మన "వర్కింగుకమిటీ మెంబరు" లక్ష్మీనారాయణగారు తమ ఉపన్యాసములో "నేను మెంబరును, కాని నేను వర్కింగుకమిటీ మెంబరట అదియెట్లో నాకే తెలువదు"అని ఆశ్చర్యము తెలిపిరి.

అటుపిదప శ్రీయుత జగ్గ కపీవాదంగారు ఇంగ్లీసులో తమ ఉపన్యాసమును వ్రాసుకొని వచ్చి చదివిరి.

పిమ్మట శ్రీయుత మాదిరి గోవిందరాజులుగారు ముఖ్యముగా నుడివినదేమన, ప్రస్తుత కాల పరిస్థితులనిక్కి చూడక మన అసోసియేషన్ యేమిపనిచేయని కారణమేమని ప్రశ్నించుచున్నారనిరి.

అవల శ్రీయుత యస్. బాబయ్యగారు తమ ఉపన్యాసములో మనవాండ్ల నేకులు ఇస్లాము మతములోకి చేరుచున్నారని పత్రికలద్వారా తెలియవచ్చుచున్నది. దానికై మన అసోసియేషన్ యేమిపని చేసినదని ప్రశ్నించిరి? ఇకముందునకు అసోసియేషన్ మంచి శ్రద్ధవహించి పని చేసిన తాకీభవించి పనిచేయగలదని వాగ్దానమొసంగిరి.

అటుతరువాత శ్రీయుత ప్రేందాస్ గారు తన ఉపన్యాసధోరణిలో మన అసోసియేషన్ అభివృద్ధి కాకపోవుటకు "డిప్రెస్డు క్లాసస్"అని పేరుపెట్టడమే ముఖ్యకారణమని తలంచుచున్నాననిరి.

తిరిగి శ్రీయుత గోవిందరాజులుగారుపన్యసించుచు తెలిపినదేమన మన జన్మహక్కులు నయమునసో లేక భయమునసో సాధింపవలసియుండును. దానికిగాను శ్రీయుత బి. యస్. వెంకటరావుగారు సర్వవిధముల ప్రసిద్ధముగా నున్నారని యు ఆజ్ఞ మనమందరము సంసిద్ధులము కావలయునని కోరిరి.

పిదపంతరము కల్యాణి రామకృష్ణగారు తమ ఉపన్యాసములో "ఈ జనరల్ బాడి మీటింగుకు ౧౦౦౦నోటీసులు ముద్రించి పంచిపెట్టితే మూరు మందికన్న తక్కువ మెంబర్లువచ్చినారు మరియు మెంబర్లు రాకపోవుటకు ముఖ్యకారణము నోటీసులు ఇంగ్లీషుభాషలో ముద్రించుటయేననిరి. అతను బొంబాయిలో ౧౨,౦౦౦మంది అనాధబాలికలకు జోలెకట్టి బిక్షమెత్తి పోషించుచున్నాననియు, అటులే జోలెకట్టి ఇచ్చటకూడా పనిచేయదలంచినానని మరియు దానికై మీరెందరు తోడ్పడెదరో చూచెదననిరి.

ఇంతలో కాన్ఫరెన్సుయొక్కయెన్నికలకలవరముపుట్టెను. అప్పటికి దాదాపు ౯-౩౦గంటలసమయముండును, అనేకమంది అంతవరకే వెళ్లిపోయిరి మరియు ౪౦కిలోగా సభ్యులు మిగిలిపోయిరి. రాబోవు కాన్ఫరెన్సుకు అధ్యక్షులుగా శ్రీయుత బి.యస్. వెంకటరావుగారి నామమును ప్రవేశపెట్టుచు శ్రీయుత కుతారపు బొజ్జయ్యగారు ఇట్లునుడివిరి. "నేను శ్రీయుతులగు అరిగెరామస్వామి మరియు గుమ్మల మల్లేశ్వరరావుగారలతో యేకీభవించి కలసిమెలసి అనేక సంవత్సరములు పనిచేసితిని. వారునొకరినొకరు దూషించుకొనేవారు మరియు పని యేమాత్రము చేయువారుకారు అందువలన ఈ అధ్యక్షపదవికి శ్రీయుత వెంకటరావేతగినవారని గట్టిగా చెప్పిరి. ఇంతలో శ్రీయుత వెంకటరావుగారు లేచి తనకీపదవివలదనియు మరియు తానింతవరకే ౨౮తారీఖునాడు రాజీనామా నిచ్చియున్నాననియు కాన ఇతరులనెవరినైన యెన్నుకొనవలయునని కొన్నిపేర్లనుసూచించిరి. మరియు అధ్యక్షులవారు తమఉపన్యాసములో చెప్పినముఖ్యాంశమేమన, మనలో యువకులు కొందరు చదువుకున్నామని గర్వము మదిలోనుంచుకొని ఇతరులను నీచముగాచూచుచు మరియువారిట్లు వీరిట్లుఅనితలంచినట్లయితే అట్టియువకులు తమతలిదండ్రులకు పుట్టినవారుకారు మరియు గాలికిపుట్టినారనితలచెదననిరి.

తదనంతరము శ్రీయుతులగు లక్ష్మీనారాయణ, గోవిందరాజులు, సుబ్బయ్య మొదలగువారు బలపరుచుచు శ్రీయుత వెంకటరావే అధ్యక్షులుగానుండవలయునని బ్రతిమాలిరి. ఈసందర్భములో శ్రీయుత కల్లూరి రామక్రిష్ణగారు యేదో మాట్లాడవలయునని తలంచిలేచిరికాని అధ్యక్షులవారునీవుమెం ౯బరుకావని ఆయనను అపుదలచేసిరి. శ్రీయుత వెంకటరావుగారు మొదలు ఈ అధ్యక్షపదవిని వొప్పుకొనకపోయినను తుదకెట్లో కష్టముపై నొప్పుకొనిరి.

ఈరంగము ౨౫నుండి పథ్యులతో ముగించె వరకు ౧౦౫౦ గంటలసమయముండవచ్చును. నేను లేచివెళ్ళితిని నాకు ఈఅసోసియేషన్‌తో యెట్టి సంబంధము లేదు. నేను ఒక హరిజనుడను.

శివాలయ శిథిలావస్థ

తిర్మలగిరి, ఇస్ఫందారు ౧౩౫౦ ఫ.

ఈ గ్రామము నల్లగొండజిల్లా సూర్యాపేట తాలూకాలోచేరినది. ఇచ్చట క్రొత్త జనాభా లెక్కలప్రకారము ౬౫౧ గృహసంఖ్యయున్న, ౪౦౦౦కు పైగా జనసంఖ్యకలదు. ఇచ్చటనొక ప్రాధమిక పాఠశాలయుకలదు ఈగ్రామమునకు దక్షిణదిశనొక శివాలయముకలదు, ఇది చాలాపురాతనమగుటచే లోనిమంటపమును చుట్టుప్రహరీగోడలు పడిపోయి నేటికి దాదాపు ౭,౦౦౦వందల రూపాయిలు కావచ్చును. దీని పునర్నిర్మాణమునుగురించి వలయుధనము ఈగ్రామ వైశ్యకులోత్తముడగు శ్రీయుత. బండారు రామచంద్రయ్యగారు ఇవ్వగలనని ఒప్పుకొనిరి ఆది నాగ్రూపమున నేకాక క్రియారూపముకూడ దాల్చెను, ప్రహరీకట్టడమునకు వలయురాయిని మరియు ఇటుకసున్నము కూడ సిద్ధముచేసి నాలుగు వత్సరములు గడచెను. ఇకమిగిలినది ప్రభుత్వమువారిఆజ్ఞ. దానికొరకై అయిదు సం॥ రముల క్రిందటనే ఒకవినతిపత్రం తహసీలుదారుగారికిని మండలాధికారిగారికిని సమర్పించికొనియుండిరి. కాని ఫలితముశూన్యము తిరిగి ౨౫వఅ౧౦ఇస్ఫందారు౧౩౫౦ఫ తేది. డివిజన్ జిల్లే నల్లగొండగారు సత్యాగ్రహం జరిగినతర్వాత ప్రభుత్వమువారి అసాధారణజరీదా ప్రకటన అయిన కొన్ని దినములకు పర్యటనచేస్తూ మాగ్రామములో ౩దినములు మొకాంచేసిరి. శ్రీవారు గ్రామరైతుల పటేలుపట్వారీలనందరిని పిలిపించుకొని ఏవేని మీకుకష్టనష్టములున్న చెప్పుకొనవలసినదని వారమురెండువారములలో పరిష్కారము చేయగలను. జేయించగలను అనినుడివిరి. శ్రీవారికి రైతులపైకలిగిన అపారప్రేమ శ్లాఘించుకొని ఇచ్చటిశివాలయమును గురించిచెప్పుకొనగా పాపము వారు తహసీలుకుపంపుట మాత్రమే జరిగినది, ప్రస్తుతము ఇవన్నియు తహసీలు ప్రాతపజారియాలో పడినవి తిరిగి రైతులు మరలమరల విజ్ఞప్తులు పంపుకొనిరి, కానిఫలితముశూన్యము

కే. శీ. బేడెనుపవల్ గారు

౧౯౦౭ లో స్కౌటుఉద్యమాన్ని తర్వాత రెండేండ్లలో తన సోదరిసహాయంతో గరల్ గైడు ఉద్యమాన్ని ప్రారంభించియున్నట్టి బేడెన్ పవల్ ప్రభువుగారు తమ ౮౩వఏట ఆఫ్రికాలో కెన్యాయందు జనవరి ౯వతేది ఉదయం మరణించిరి. గతవత్సరం నవంబరులో గుండెజబ్బుతో పీడరుగ్మత ప్రారంభమైయుండెను.

నిజాం ప్రభుత్వ ఆబ్కారీ నివేదిక

(౧౩౪౯ ఫసలి)

హైదరాబాదు(దక్కన్), ఇస్ఫందారు౧౦

పైసంవత్సరములో కాలపరిస్థితులు బాగాలే నందున మత్తుపదార్థాల వాడుక తక్కువైంది, కల్లుచెట్లు గీసినవి౨౯౫౦౦౦, కల్లుదుకాణాలలో ౨౦౦౦తగ్గెను అనగాఇప్పుడు ౭౭౪౪ ఉన్నవి-అనగా ౪౪౦౦మందికి ఒకకల్లుదుకాణముచొప్పున ఉన్నది ౧౦౦మంది ౧,౫౬ గ్యాలనుల కల్లు త్రాగినారు.

ఈవిధంగా దుకాణాలు త్రాగడం తక్కువైనను సర్కారీఆదాయంలోమాత్రం తగ్గుటకుమారుగా ఎక్కువైనది. ౧౩౪౭లో ౨కోట్లు౩లక్షల ఆదాయంవచ్చినది. ౧౩౪౯లో ౧కోటి౯౩లక్షల ౨౫వేలువచ్చెను. నల్లమందు గాంజాలోకూడా వాడుకము చాలా తగ్గిపోయినది.

సుంకముశాఖా నివేదిక

(౧౩౪౯ ఫ.)

హైదరాబాదు (దక్కన్), ఇస్ఫందారు ౧౨

హైద్రాబాదు ప్రభుత్వమువారు వ్యవసాయమునకు సహాయముచేయుటకుగాను కొన్ని వస్తువులపై సుంకము తీసివేసినందున ౩కోట్లనాంలక్షల విలువవస్తువులపై సుంకములేకుండా విడిచిపెట్టిరి-అని నివేదికలో ప్రభుత్వమువారు తెలిపినారు. అట్టివేవనగా మెషీనులు వ్యవసాయం పనిముట్లు ఎరువులు, మందులు, ఆదేవిధముగా ఎగుమతులపై మాఫీలేవనగా తోళ్లు, బెల్లము, మిల్లులలోసిద్ధమైనబట్టలు-ని వేదికాకాలములో మొత్తముఅదాయము ౧కోటి౨౫లక్షలు వచ్చెను. ఈసంవత్సరములో మొత్తముదిగుమతులవిలువ ౧౨౯ కోట్లు ఎగుమతులవిలువ ౧౯ కోట్లు

గోలకొండ గ్రంథాలయము

గాంధీమహాత్ముడు

గ్రంథకర్త "విష్ణుచక్రం" రెండుభాగముల గ్రంథము, పుటలు మొదటిభాగంలో ౧౫౧ రెండవభాగంలో ౧౪౪ వెలఒక్కొక్కభాగము ఆరుఅణాలు. దొరకుచోటు "దేశోద్ధారక గ్రంథమాల సికింద్రాబాదు దక్కన్"

ఈగ్రంథమునందు గాంధీమహాత్ముడు శ్రీకృష్ణునివలెనే అవతారపురుషుడని నిరూపణచేయుటకు యుక్తులన్నియు ఉపపాదించబడినవి. మొదటిభాగమందు ౧౨ ప్రకరణములును, రెండవభాగమునందు అయిదుప్రకరణములును ఉన్నవి. అ అ యి దు క డు పటిప్రకరణములఅనంతరము మహాత్ముని గురించి విఖ్యాతపురుషులఅభిప్రాయములు ఉల్లేఖించబడినవి.

మొదటిభాగమందలి మొదటినాలుగు ప్రకరణాలలో గాంధిమహాత్ముని అవతారపురుషునిగ శ్రీకృష్ణునితోపోల్చుటకు సామ్యము లేవో శ్రీకృష్ణుడుఏపరిస్థితులలో నీభూమిమీదఅవతరించెనో, గాంధిమహాత్ముడే పరిస్థితులలో భారతదేశనాయకుడయ్యెనో, శ్రీకృష్ణునిగుణములయందలివిశేషములేవో, గాంధిమహాత్ముని గుణములయందలి విశేషములేవోపోల్చి వివరించబడినవి తరువాత అయిదవప్రకరణమునుండి ౧౨ వప్రకరణమువరకు గాంధిమహాత్మునిఅహింస, సత్యాగ్రహము, చరఖాచేతిపరిశ్రమలపైని అభిమానముఏవిధముగ వారిఅవతారపురుషత్వమునునిరూపించునో చర్చించబడినది.

రెండవభాగమందు గాంధిమహాత్ముని నిర్మాణకార్యక్రమమందలి హరిజనసేవ, మద్యనిషేధము హిందూమహమ్మదీయసఖ్యయత్నము, వర్ధావిద్యావిధానము అనునంశములెట్లు మహాత్మునిమహత్తునకు లక్షణములోవివరించబడినది. తుదిప్రకరణములో గాంధిమహాత్మునికూడ భారతీయులు భగవంతునిదశావతారములతోబాటు పూజచేయవలెనని చెప్పబడినది

కావ్యగుచ్ఛము

కవి. అనుముల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి వెల. ౧రూ॥ దొరకుస్థలము. కవిగారు, మునిసిపల్ హైస్కూల్ తెలుగుపండితులు కర్నూలు.

ఇందు. విషయవాహిని, ఉత్తరదిగంగన, కర్షకకన్య అనుమూడుకథలు పద్యగద్యాత్మకముగా రచింపబడినవి. మొదటిది తారాచంద్రులకథ. దీనినాధ్యాత్మికముగా నిరూపింపబోయినారు.తారాచంద్రులు కూడినారుకాని అదిచీకటితప్పు. దానిమూలాన కొడుకుగూడ పుట్టినాడు. భర్తకోపమును బ్రహ్మదేవుడు శమింపజేసి,తారని నిర్దోషిణి అనినిరూపించినాడు. ఇదొకపద్ధతి.

రెండవకథలో ఆస్థానప్రసక్తికథ. ఇందుజితేంద్రియత్వము నిరూపింపబడినది. స్త్రీకి స్వాతంత్ర్యముకూడదను మనుధర్మాన్ని కవిగారిందు సమర్థించినారు.

మూడవకథ స్వకపోలకల్పితము.

అనుముల సుబ్రహ్మణ్యశాస్త్రిగారి కవిత ఉత్తమమైనది అద్రాక్షాపాకము లలితపద భూయిష్ఠము. అమితానందమునుహరు శైలి. ఈశైలిలో వ్రాయు అధునికకవులు ఏపదిమందియుందురో లేరో

కాంగ్రెసుచరిత్ర

గ్రంథకర్త శ్రీ జానపాటిసత్యనారాయణగారు ఆంధ్రమహాసభాధ్యక్షులగు శ్రీయుతమందుముల రామచంద్రరావుగారు ప్రావిపీఠికగలదు పుటలు మొదటిభాగంలో ౪౦, రెండవభాగములో 33. వెలఒక్కొక్కభాగము ఒకఅణా, దొరకుచోటు "ఆణాగ్రంథమాల, 3౬౧౧తూర్పు బజారు, హైదరాబాదు (దక్కన్)"

ఈగ్రంథము రెండుభాగములుగా వ్రాయబడినది. మొదటిభాగమందు కాంగ్రెసుపుట్టుక మొదలు ౧౮౮౫ వసంవత్సరంలో కలకత్తాలోజరిగిన మహాసభవరకు, రెండవభాగమందు వైస్రాయిలార్డుఇర్విన్ గారిఅధినివేశప్రతిపత్తిప్రకటన అనంతరము లాహోరుకాంగ్రెసుమహాసభలోసంపూర్ణస్వాతంత్ర్యప్రకటననుండి ఇపుడు జరుగుచున్నయుద్ధవ్యతిరేక సత్యాగ్రహమువరకును కాంగ్రెసుయాజమాన్యమున భారతజాతీయతా మహానదిప్రవాహగతులు స్థూలముగా తెలుపబడినవి. గ్రంథము మొదటిభాగమునందు సగముభాగము గాంధిమహాత్ముడురంగములో ప్రవేశించుటకు పూర్వసమాచారము. అదిమొదలుకొని కొనవరకును గాంధిమహాత్మునిసారథ్యములో, కాంగ్రెసురథమునడచుచున్నదను భావము మరుగుపడకుండ ప్రస్ఫుటముగానుండుటకు తగినవిధానమున ఈగ్రంథమురచించబడినది. మధ్యమధ్యగ్రంథకర్తగారి జాతీయభావోద్రేకమాగక ఒకటిరెండేసిసంస్థలవిమర్శలలోవికసించినది. గ్రంథముచదువుటకు ఉత్సాహముగనుండునిసమున వ్రాయబడినది.

పత్రికా స్వీకారము

ఆయుర్వేదకళ

ఇది హైద్రాబాదునుండి కొత్తగా వెలువడిన ఆయుర్వేదమాసపత్రిక సంపాదకులు పండితవేదాంతి దుమల రామానుజస్వామిగారు ఈజనవరినుండి ఆరంభమైనది. ప్రథమసంచికలో ౪౦ పుటలున్నవి. ముఖ్యపత్రముపై ధన్వంతరిచిత్రపటము ముద్రింపబడినది, వ్యాసాలలో 3-౪ ముఖ్యమైనవి సంపాదకులేవ్రాసినారు, విషయములుబాగాపున్నవి. ఇందుఓషధీపరిచయము, శ్రీ ఆయుర్వేదము, ఆయుర్వేదమునకున్న ఆయుర్వేదము పంచాంగము. ఋతుహిత, తైరనాగమును, అజీర్ణము, ఆయుర్వేదప్రబోధమున్నవి విషయానుగుణంచినవ్యాసము కలవు. విషయములు శాస్త్రసంబంధమైనవిఅందరికిని తెలియునట్లుగా వ్రాసినారు కొన్ని పరిశోధనతో కూడినవైయున్నవి.

ఈపత్రికచందా సంవత్సరానికి 3 రూ.ప్రాప్తిస్థానము, మేనేజరుఆయుర్వేదకళ, ౧౫౦ సుల్తానుబజారు హైదరాబాదు-దక్కన్.

ఈ పత్రికను ప్రతిఆయుర్వేదవైద్యుడును తప్పకుండా తెప్పించుకొనుటయుక్తము.

కాగడా. జన్మదినసంచిక. ౧౯౪౧

వెల ౪ అణాలు ప్రాప్తిస్థానము. కాగడాకార్యాలయం మద్రాసు. ఇది ౭౪ పుటలప్రత్యేకసంచిక. రెండు త్రివర్ణపటాలు. ఇతరపటాలును కలవు. పద్యాలు, కథలు విమర్శలు కలవు. అందుకొన్ని చాలఉత్తమమైనవిగా ఉన్నవి. ఈసంచిక చాలఆకర్షణీయముగ ఉన్నది. కాగడాకుఒకసంవత్సరమునిండినందులకు అభినందనములు. ఈకొలదికాలములోనే ౧ది అఖండవిజయమును పొందినది. ఇదంతయు సంపాదకుల శక్తివలననే కలిగినదనుటలో సందేహములేదు.



జర్మనీ రష్యాల ఒడంబడికలు

జర్మనీరష్యాలకు ఒడంబడికలు కుదిరినట్లిపుడే ఒకవార్తవచ్చినది రష్యాఆక్రమించిన లిథుయేనియాకును, జర్మనీకిని మధ్యసరిహద్దును ఒకఒడంబడిక నిర్ణయించుచున్నది. పోలెండు-లిథుయేనియాకును, జర్మనీ-లిథుయేనియాలకును, మధ్యనుండుసరిహద్దు గతయేడంగీకరింపబడినది, లిథుయేనియా లట్వియా, ఎస్టోనియాలలోని జర్మనులను అక్కడినుండి జర్మనుప్రదేశాలకు మార్చుటకును, మెల్లివాక్లీ జిల్లాలలోని రష్యనులను రష్యాప్రదేశాలలోకి మార్చుటకును ఒకఒడంబడిక కుదిరినది. ఇట్లుమార్చబడేవారల స్థిరచిరాస్తులవిషయక పరిహారమును పరిష్కరించుటకు ఇంకొక ఒడంబడిక కుదిరినది. పరిశ్రమలకుపలయు యంత్రాలను జర్మనీనుండి రష్యాకుపంపి, రష్యానుండి జర్మనీకి ముడివస్తువులను ఆహారపదార్థములను ఎక్కువగా తెప్పించుకొనుటకు ఒకసంవత్సరకాలమునులలోనుండు మరియొక ఒడంబడిక చేసికొనబడినది.

రత్నాల,ముత్యాల ఎగుమతుల నిషేధము

ఇండియాప్రభుత్వమువారు భారతదేశరక్షణనియమాలలో దఫా ౯౪ (3) క్రింద జనవరి ౧౧ వతేదిన జారీచేసిన ఆజ్ఞలో ఇకమీద భారతదేశంనుండి విదేశాలకు రత్నాలు, వజ్రాలు, ముత్యాలు, ప్లాటినం, బంగారుతోచేదిగినవస్తువులను పంపించరాదని హెచ్చరికచేయుబడినది.

బాల్కను రాజ్యాలలో తికమకపరిస్థితులు

బాల్కనుప్రాంత రాజ్యాలలో రాజకీయపరిస్థితు లెట్లున్నదియు సరిగా తెలియుటలేదు. ఒకదానికొకటి విరుద్ధమైన వార్తలు జనవరి ౨వ తేదినుండి విపరీతముగా వచ్చినవి. జర్మనుసేనలు ఈప్రాంతంలోబల్గేరియామీదికి దాడివెడలవచ్చునను అంశముచుట్టు ఏమేమియూహలో బయలుదేరినవి. బల్గేరియాకు జర్మనీ అంత్యసందేశమిచ్చినట్లు కూడచెప్పబడినది. మొత్తంమీద హిట్లరు బాల్కను ప్రాంతంలో రుమేనియామున్నగు చోట్ల సేనలనుచేర్చుచు పలువురు పలువిధముల తలచుచున్నపుడు, తాను అగడవిడలో అనువైనచోట శత్రువుపై దెబ్బతీయవలెనని సంకల్పించియున్నాడనిమాత్రము ఈతికమికవార్తలకు వ్యాఖ్యానముచేయుచు పోవగును.

రుమేనియాలో అల్లరులు

ఇదేకాలంలో రుమేనియాలో కమ్యూనిస్టులు, ఐరన్ గార్డులు పోట్లాడుకొనుచు అల్లరులచేయుచున్నట్లు అవి అరాజకస్థితివరకు పెరిగిపోయియున్నట్లును వార్తలువచ్చినవి. కాని చలిదెబ్బవల్ల రుమేనియాతో బయటిదేశాలకు సంబంధం మూడురోజులుగా తెగియుండుటచే ఇట్టి వార్తలువచ్చినట్లును, నిజంలో అక్కడరుమేనియాలో జర్మనుసేనలు వచ్చియుండుటవల్ల రుమేనియనులు అతృప్తిచెంది యుండుటతప్ప అరాజక పరిస్థితులేమియు లేనట్లును ఇపుడు లండనులో రుమేనియారాయబారి కార్యాలయానికి వచ్చినలేఖలవల్ల తెలిసినది.



సంవత్సరము [illegible]
[illegible]
(బ్రిటిష్ ఇండియాకు)
[illegible]
పాతపత్రికలు
వెల ప్రత్యేకము.

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only Popular Paper That reaches The masses In the Dominions

Best Medium for Advertisement

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume **15** **Hyderabad-Dn.** **Monday** **20 January** **1941** ***Number* 71**

రాజ్యాంగసంస్కరణ సారథి

సర్ మహమ్మద్ యాఖూబుగారు వచ్చినారు

హైదరాబాదు(దక్కన్) జనవరి ౧౮

౧౩ జనవరినాడు హైద్రాబాదు నూతనరాజ్యాంగసంస్కరణములకు విచ్చేసినారు. వారికి రైలుస్టేషనులో రాజ్యాంగసంస్కరణశాఖవారు స్వాగతమిచ్చినారు. వారిని మూడేండ్లకొరకు నియామకముచేసినారట. మొదటిసంవత్సరములో వారు సమాలోచనకర్తగా నుందురు. అంతలో సంస్కరణములు అమలులోనికివచ్చునట. అమలులోవచ్చినతర్వాత ఏర్పడినశాసనసభకు స్పీకరుగా ఉందురట. ఇట్లు వారు ౨ ఏండ్లు స్పీకరుగాపనిచేయుదురట. అప్పుడు సర్ మహమ్మదుగారు వెళ్ళిపోదురట.

మొదటిపేజీ తరువాయి

గానుండి, ఆటుతర్వాత ఇటాలీయుల తూర్పు ఆఫ్రికాలో ప్రధానసేనానిగనుండిరి. ఇంతటివాడు దిగితేనేగాని అల్బేనియాలో ఇటాలీయసేనలు జడిచేటట్లులేవని ఇపుడు కావెల్లెరోగారి నియామకానికి అర్థమున్నట్లయినది. మొత్తంమీద ఇటాలీయులకు మంచిసైనిక నాయకులు తక్కువైనారని లండనునగరంలో బ్రిటిషువారు భావించుచున్నారు. ఆసేకులు ఇటాలీయసైనికాధికారులు అల్బేనియాయుద్ధంలో గ్రీకులకును, ఆఫ్రికాలో పడమటిఎడారియుద్ధంలో బ్రిటిషువారికిని ఖైదీలుగచిక్కినసంగతిని ఈసందర్భంలో జ్ఞాపకముంచుకొనవచ్చును,

హంగరీ, రుమేనియాల సంఘర్షణ

హంగరీ, రుమేనియాలకు మరల సంఘర్షణలు పుట్టినట్లు వార్తలువచ్చినవి. హిడ్విగులో ఒక హంగరీయునివద్ద జర్మను, ఇటాలీయపతాకాలు కనపడినవను కారణంచేత ఒక హంగరీయుని రుమేనియా అధికారులు అరెస్టు చేయగా, అందుకు ప్రతిక్రియగా హంగరీయాధికారులు కోలోస్వారువద్ద ఒకప్రసిద్ధ రుమేనీయుని అరెస్టు చేసిరట. సుకుల్సు తెగవారు ఆక్రమించియుండే అనేకప్రదేశాలలో నివాసులు రుమేనీయాధికారులకు వ్యతిరేకముగా అందోళన సాగించినారు. సుకులులు తాము హంగరీయజాతివారమనుచున్నారు. [illegible]

[illegible]

బ్రిటిషునౌకలపై జర్మనువిమానాల దెబ్బలు, దానికిప్రతిక్రియలు

[illegible]

సికింద్రాబాదును నిజాముగారి కప్పగించుట

సికింద్రాబాదు(దక్కన్) జనవరి ౧౮

సికింద్రాబాదును హైద్రాబాదు ప్రభుత్వమువారికి ఇచ్చివేయుదురని రెండేండ్లనుండియు వ్యవహారములు జరుగుచుండెను. తుదకు ఇప్పుడు నిష్కర్షగా ఇచ్చివేయుచున్నారను వార్త బయట పడినది. ౩౧ మార్చి ౧౯౪౧ నాడు ఈ అప్పగింత జరుగును. సికింద్రాబాదు మేజిస్ట్రేటుగారు కోర్టుఉద్యోగుల కందరికిని ఒకగస్తీని పంపినారట. ఎవ్వరెవ్వరు ముందు హైద్రాబాదు ప్రభుత్వమువారికి అవసరముగు ఉద్యోగులు కానుండిరో అట్టివారిష్టపడితే నాటిని నిజాం ప్రభుత్వమువారు వేరు ఉద్యోగాలలో నుంచుదురని తెలిపినారట. ఈ సికింద్రాబాదును నిజాంగారు పూర్వములో క్రీ.శ.౧౭౯౮లో బ్రిటిషువారికి సైన్యానికిగాను ఇచ్చియుండిరి. సివిల్ ఏరియా అగు సికింద్రాబాదునగరము హైద్రాబాదుప్రభుత్వములో చేరిన తర్వాత దానిని హైద్రాబాదు మునిసిపాలిటీలో కలిపివేయుదురట.

బ్రిటిషువారు శత్రువిమానాలపై ప్రయోగించిన దెబ్బలచే ౧౨ శత్రువిమానాలు క్రిందికూల్చివేయబడినవి, మరికొన్ని దెబ్బతినెను.

[illegible]

బల్గేరియాలో జర్మను సేనలు

[illegible]

బల్గేరియావారి విధానము

[illegible]

యూగోస్లావియా ఇంతవరకు శాంతివిధానమే అవలంబించియుండెను, కాని యుద్ధమూ, శాంతియూ [illegible]

[illegible]

కు రాజ్యమును [illegible] ఈ నాటల్లో బల్గేరియాప్రధాని సూచించియుండవచ్చును. అంటే బల్గేరియా, గ్రీసులకు సంఘర్షణ విషయము. ఈసారతో జర్మనులు బల్గేరియాకు సహాయముచేసేవారివలె బల్గేరియాద్వారా గ్రీసుపై పడుదురా అనే అనుమానము కలుగుచున్నది

అవిద్యను వెళ్లగొట్టుట

విద్యామంత్రిగారి కృషి

హైదరాబాదు దక్కన్ ఇస్ఫందారు ౧౩

నవాబ్ మెహదీయార్జంగ్ బహద్దరుగారు గత వారము హైదరాబాదునగరములో ఒక వయోజన రాత్రిపాఠశాల ప్రారంభోత్సవమును గావించిరి. ఆపాఠశాల మునిసిపాలిటీవారిచే స్థాపింపబడినది. ఆసందర్భములో నవాబుగారిట్లు సెలవిచ్చిరి.

"మన దేశములో అవిద్య అపారంగానిండి యున్నది [illegible] ఈ రాష్ట్రములో [illegible] ప్రభుత్వమువారు [illegible] ప్రయత్నాలు చేయుచున్నారు. కాని [illegible]

[illegible]

సిద్దీఖు దీక్షాదారుపై కత్తిదెబ్బలు

హైద్రాబాదు (దక్కన్) ౧౫ ఇస్ఫందారు ౧౩౫౦ ఫ.

ఆసఫునగరమందున్న సరువరుఅలంమతమునకు నేటి సినము మధ్యాహ్నము ౩గంటలకు దీక్షాదారు [illegible]ములో కూర్చుండి యుండెను. ఆసమయమున మహమ్మదు అబ్బాసు అనువతడు వచ్చి వారితో ముచ్చటించుచు వారు కనుపురుగగుటతో [illegible] ఆ దేవతములో వ్రేలాడగట్టబడియున్న కత్తులలోనుండి ఒక దానినితీసుకొని దానితో సిద్దీఖుపై దాడిచేసి పారిపోవుచుండగా దీక్షాదారుశిష్యులు కొందరు కనిపెట్టి తక్షణమే అతనిని పట్టుకొనిరి.

సిద్దీఖు దీక్షాదారుకు ముఖముపైనను,తలపైనను, కాళ్ళపైనను,చేతులపైనను గాయములుతగిలెను. వారిని ఉస్మానియావైద్యశాలలో తక్షణమే ప్రవేశపెట్టిరి.నిందితుని పారిపోవునపుడు పట్టుకొనుటలో గాయములైనందున అతనినికూడ అదే వైద్యశాలలో అదే క్షణమే ప్రవేశపెట్టిరి.

శ్రీమద్రామునకు శ్రీశివరామదీక్షిత అచలగురుమందిరము (బేగంపేటగ్రామము)

శ్రీవిక్రమనామ సం॥ పుష్య బ ౧౨ శుక్రవారము (౨౪-౧-౧౯౪౧) శ్రీ [illegible] శ్రీ లక్ష్మణదేశిక ప్రభువుల ౨౫ వ వార్షికోత్సవము పైమందిరమున మధ్యాహ్నం ౧౨ గంటలనుంచి ౨ ఘంటలవరకు సుగుణపూజయు, అరాధనయు బ్రాహ్మణాదిభక్తులకు భోజనము. తదుపరి బీదలకు అన్న దానము, [illegible] భజనకాలక్షేపము జరుపబడును.

అత్యుత్తమ నిరూపక గ్రంథము

౧. యజ్ఞోపవీతము

ఇందు యజ్ఞోపవీతమును ఎవరెవరు, ఎందుకు ధరింపవలయును. మొదలగువిషయములు చర్చింపబడినవి.

౨. దేవీదేవతలు

ఈ పొత్తమునందు ౩౩ కోట్ల దేవతలున్నారా? అను విషయము చర్చింపబడి నిజమైన దేవతలెవరో నిరూపింపబడినవి. వెల ఒక్కొక్క పుస్తకము ౦-౧-౬ ఒకటి, రెండు పుస్తకములకు టపాఖర్చు ౦-౦-౬ మొత్తము వెల టపాబిళ్లలు పంపవలెను.

౧౦౦పుస్తకము లొక్కసారికొనువారికి ౪-౦-౦ పోస్టేజి ఉచితము వెల్ను అడ్వాన్సుగా పంపవలెను

కృష్ణ గ్రంథమాల

౧౫-౨ ప్రెసిర్ బజారు, బొలారం

సవరణ

౮-౧౦-౧౯౪౧ తారీఖున గోలకొండపత్రిక ౧౦ సదయన పేజీలో వేసిన ప్రకటనలో చిరుమామిళ్ల అమరయ్యగారు సా॥ కలకోటనివారు రాయిన్న పేట [illegible] ప్రాంసరినోటు ప్రమాణ [illegible] ప్రమాదాత్సంకల్పగము [illegible] పడినది కావున ఇందుమూలకముగా సవరణ తెల్పనైనది.

ఇట్లు
చిరుమామిళ్ల అమరయ్య

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press. Hyderabad Dn, Editor- S. Prathapa Reddy F. A.B.L.